



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 94 | బుధవారం 26 - 11 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 94 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 26 WEDNESDAY NOVEMBER 2025 PAGES : 8 Rs :2-00


# ప్రపంచ మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న 18 పంటలు ఈ ప్రాంతంలో పండుతున్నాయి: సీఎం చంద్రబాబు

- పూర్వోదయ నిధులతో రాయలసీమ అభివృద్ధికి రూ.40 వేల కోట్ల ప్రణాళిక
- రాయలసీమను హార్టికల్చర్ హబ్?గా మార్చాలని లక్ష్యం
- 50 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటల సాగుకు కార్యాచరణ
- సీమ ఉత్పత్తులను దుబాయ్ మీదుగా అంతర్జాతీయ మార్కెట్లకు తరలించే ప్రణాళిక
- ఉద్యాన రైతులకు మౌలిక సదుపాయాల కల్పనపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి: రాయలసీమ, ప్రకాశం జిల్లాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బృహత్ ప్రణాళికను సిద్ధం చేసింది. పూర్వోదయ పథకం కింద లభించే నిధులను సద్వినియోగం చేసుకొని, ఈ ప్రాంతాన్ని ఉద్యాన పంటల కేంద్రంగా (హార్టికల్చర్ హబ్) తీర్చిదిద్దేందుకు రూ.40 వేల కోట్ల వ్యయంతో కార్యాచరణను రూపొందించింది. ప్రపంచ మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న 18 రకాల పంటలు ఈ ప్రాంతంలో పండుతున్నాయని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని రైతుల జీవన ప్రమాణాలు పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలో పూర్వోదయ పథకం కింద రాయలసీమ ఉద్యాన పంటల అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.

**రూ.40 వేల కోట్లతో బృహత్ ప్రణాళిక**

రాయలసీమ, ప్రకాశం జిల్లాల పరిధిలోని 9 జిల్లాల్లో ఉద్యాన రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఈ భారీ ప్రణాళికను అమలు చేయనుంది. నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు ఈ ప్రాంతంలోని రహదారులు, జలవనరుల ప్రాజెక్టులు, పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. దీని ద్వారా 92 క్లస్టర్లలోని సుమారు 5.98 లక్షల మంది ఉద్యాన రైతులకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరనుంది. ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా సాగు నుంచి మార్కెటింగ్ వరకు వివిధ దశల్లో రైతులకు అండగా నిలిచేందుకు రూ.14,800 కోట్ల విలువైన ప్రాజెక్టులు చేపట్టనున్నామని, ఇందులో రూ.9,000 కోట్లను సబ్సిడీ రూపంలో అందించనున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

**రాయలసీమను హార్టికల్చర్ హబ్?గా తీర్చిదిద్దడమే లక్ష్యం**

"రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దటమే మన లక్ష్యం. ఈ ప్రాంతంలో మొత్తం 65 రకాల ఉద్యాన పంటలు పండుతుండగా, ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్న 18 రకాల పంటలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. 50 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగును విస్తరించాలి" అని చంద్రబాబు స్పష్టం చేశారు.పంటల నాణ్యతకు సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ వంటి ఆధునిక పద్ధతులు పాటించాలని సూచించారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా నీటి వసతి కల్పించి, ఆర్గానిక్ సేద్య పద్ధతులను ప్రోత్సహించాలన్నారు. ఆక్వా రంగం తరహాలోనే ఉద్యాన రంగాన్ని కూడా అగ్రస్థానానికి తీసుకెళ్లగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అరటి, బొప్పాయి, దానిమ్మ, మామిడి, ఉల్లి, టమాటా, మిరప వంటి పంటలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.

**అంతర్జాతీయ మార్కెట్లకు సీమ ఉత్పత్తులు**

సీమలో పండిన ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించడమే ఈ ప్రణాళికలో కీలకమని ముఖ్యమంత్రి తెలిపారు. "రైతులకు అవసరమైన కోల్డ్ చైన్, లాజిస్టిక్స్, రవాణా సదుపాయాలు కల్పించాలి. దుబాయ్ వంటి అంతర్జాతీయ కేంద్రాలకు ఎయిర్ కార్గో ద్వారా మన ఉత్పత్తులను తరలించాలి. అక్కడి నుంచి ప్రపంచంలోని ఇతర దేశాలకు ఎగుమతి చేయడం సులభమవుతుంది. ఇది సాకారమైతే ఈ ప్రాంత రైతుల భవిష్యత్తు మారిపోతుంది" అని చంద్రబాబు అన్నారు. మారుమూల గ్రామాలను ప్రధాన రహదారులతో అనుసంధానించడం ద్వారా మార్కెటింగ్ మరింత సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, హంద్రీ-నీవా వంటి ప్రాజెక్టుల వల్ల రాయలసీమలో భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయని తెలిపారు. దీనివల్ల ఉద్యాన సాగు సులభతరమై, రైతుల ఆదాయం పెరగడమే కాకుండా భూముల విలువలు కూడా పెరిగాయని, ఇందుకు తన సొంత జిల్లా అనంతపురమే ఉదాహరణ అని వివరించారు. ఈ సమావేశంలో ఆర్థిక, వ్యవసాయ, ఉద్యాన, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, జలవనరుల శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో కొత్తగా 3 జిల్లాలు... సీఎం చంద్రబాబు ఆమోదం



అమరావతి:ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా సౌలభ్యా న్ని మరింత మెరుగుపరిచే దిశగా ముఖ్యమంత్రి చంద్ర బాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు ఆయన ఆమోద ముద్ర వేశారు. మంత్రుల కమిటీ సమర్పించిన నివేదికపై రెండు రోజుల పాటు సమీక్ష నిర్వహి ంచిన చంద్రబాబు, కొన్ని మార్పులతో ఈ ప్రతిపాదనలను అంగీకరించారు. దీంతో రాష్ట్రంలోని మొత్తం జిల్లాల సంఖ్య 26 నుంచి 29కి చేరనుంది.కొత్తగా మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాలు ఏర్పడనున్నాయి. పోలవరం జిల్లాకు రంపచోడవరం కేంద్రంగా ఉండనుంది. ఈ నిర్ణయంతో ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయని, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. జిల్లాలతో పాటు, రెవెన్యూ వ్యవస్థలోనూ కీలక మార్పులు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు కూడా సీఎం అంగీకరించారు.

**కొత్త రెవెన్యూ డివిజన్లు ఇవే:**

- నక్కపల్లి (అనకాపల్లి జిల్లా)
- అద్దంకి (ప్రకాశం జిల్లా)
- పీలేరు (మదనపల్లె జిల్లా)
- బనగానపల్లె (నంద్యాల జిల్లా)
- మడకశిర (సత్యసాయి జిల్లా)

అదేవిధంగా, కర్నూలు జిల్లాలోని ఆదోని మండలాన్ని విభజించి, పెద్దహరివనాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేసేందుకు కూడా అనుమతి తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, పరిపాలనా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మంత్రుల కమిటీ ఈ సిఫార్సులు చేసింది. త్వరలోనే ఈ కొత్త జిల్లాల ఏర్పాటుకు సంబంధించిన అధికారిక ప్రక్రియను ప్రారంభించి, కార్యాలయాలు, అధికారుల నియామకంపై దృష్టి సారించనున్నారు.

## ట్రాఫిక్ నియంత్రణలో జిల్లా కలెక్టర్ చొరవ...




జాతీయవాణి /భీమవరం మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మితో కలిసి భీమవరం పట్టణం అంతా స్వయంగా ద్విచక్ర వాహనంపై మూడు గంటల పాటు ప్రయాణించి క్షేత్రస్థాయిలో ట్రాఫిక్ అవరోధాలను స్వయంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ బంగ్లా నుంచి ప్రారంభమైన ద్విచక్ర వాహన పర్యటన కాటన్ పార్క్, అడ్డవంతెన, అభిరుచి సెంటర్, బాంబే స్వీట్ సెంటర్, అంబేద్కర్ చౌక్, ప్రకాశం చౌక్, రిలయన్స్ సూపర్ మార్కెట్, పోలీస్ బొమ్మ సెంటర్, బస్టాండ్ సెంటర్, ఫ్లైఓవర్ డౌన్, యూటర్న్, కామాక్షి దేవి ఆలయం, బస్టాండ్ వెనుక సాయిబాబా ఆలయం మీదుగా, మావుళ్లమ్మ ఆలయం, తాలూకా కార్యాలయం, తిరిగి ప్రకాశం చౌక్ తో ముగిసింది. ఈ పర్యటనలో పోలీస్, మున్సిపల్, రవాణా, రహదారులు భవనాలు శాఖ అధికారులు కూడా అనుసరించారు. కాటన్ పార్క్ నుండి మావుళ్ళమ్మ దేవస్థానం వరకు రోడ్ల మార్జిన్ లో ఆక్రమణలు, ప్రకటన బోర్డులు, షాపుల యజమానులు రోడ్డు మార్జిన్ లో వస్తువులను ప్రదర్శించడం, వాహనాలు పార్కింగ్ గమనించిన జిల్లా కలెక్టర్ సంబంధిత షాపు యజమానులను పిలిచి గట్టిగా హెచ్చరించడంతోపాటు, మరొకసారి నిబంధన అతిక్రమిస్తే అపరాధ రుసుము తప్పదని గద్దించారు. పరిశీలిస్తున్న సమయంలో రోడ్డు పక్కన పెట్టి వెళ్లిపోయిన జీప్ కు రూ.5 వేలు, ఆటోకు ఫైన్ విధించాలని ఆదేశాలు జారీ చేశారు. బస్టాండ్ సెంటర్లో చికెన్ పాప్కార్న్ షాపు దాదాపు రోడ్డుకు ఆనుకుని నిర్మించడానికి ఎవరు పర్మిషన్ఇచ్చారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత షాపు మీకు ఎవరికీ కనిపించటం లేదా, మీరు ఏం పరిశీలిస్తున్నారు అని మున్సిపల్ అధికారులను నిలదీశారు. మావుళ్ళమ్మ టెంపుల్ పరిసరాలను అంతరాయంగా పరిశుభ్రంగా ఉంచుతున్న శానిటరీ వర్కర్లకు జిల్లా కలెక్టర్ చేతుల మీదగా పళ్ళబుట్టలను అందజేశారు. ఈ పర్యటనలో భీమవరం ఆర్డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేద, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, జిల్లా రవాణా అధికారి కె. కృష్ణారావు, తహాసిల్దార్ రావి రాంబాబు, టౌన్ సీఐ నాగరాజు, అసిస్టెంట్ కమిషనర్ ఏ. రాంబాబు, ఎంహెచ్ సోమశేఖర్, ఏటీపీ ఎం. శ్రీలక్ష్మి, ట్రాఫిక్ సిఐలు, ఎస్సైలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## సిట్ విచారణకు హాజరైన భూమన కరుణాకర్ రెడ్డి..



అమరావతి: టీటీడీ పరకామణి చోరీ కేసుకు సంబంధించి వైసీపీ సీనియర్ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. తిరుపతిలోని సిట్ కార్యాలయానికి వెళ్లే ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ, తనను ఈ కేసులో ఇరికించేందుకు కుట్ర జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు.ఈ సందర్భంగా భూమన మాట్లాడుతూ, "ఈ కేసుకు, నాకు... భూమికి, నక్షత్ర మండలానికి ఉన్నంత వ్యత్యాసం ఉంది. దుష్టచతుష్టయం నన్ను ఈ కేసులో ఇరికించాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది" అని వ్యాఖ్యానిం చారు. టీడీపీ నేతలు నారా లోకేశ్, వర్ల రామయ్య, పట్టాభి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తనను విచారించాలని అధికారులపై తీవ్ర ఒత్తిడి చేశారని ఆయన ఆరోపించారు. "ఆ ఒత్తిడి భరించలేకనే అధికారులు నన్ను విచారణ కు పిలిచారు. అయినను పోయి రావలె హస్తినకు" అని అన్నారు .కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తోందంటూ మీడియాపై కూడా భూమన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "కూటమి ప్రభుత్వాన్ని మోసే పిచ్చి శునకాలు అక్షరాల విరోచనాలతో తమ పత్రికలను నింపేశాయి" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అనంతరం ఆయన సిట్ అధికారుల విచారణకు వెళ్లారు. ప్రస్తుతం ఈ కేసులో భూమన వాంగ్మూలాన్ని అధికారులు నమోదు చేస్తున్నారు.

## కేంద్రమంత్రి వ్యాఖ్యలు.. తేల్చేయాలంటూ అధిష్టానానికి సిద్ధరామయ్య సూచన



న్యూఢిల్లీ : కర్ణాటక ముఖ్యమంత్రి మార్పు అంశంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరోమారు స్పందించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటింది. అధికారంలోకి వచ్చాక సిద్ధరామయ్య ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, సిద్ధరామయ్య, డీ.కే. శివకుమార్ చెరో రెండున్నరేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారనే ప్రచారం మొదటి నుంచి ఉంది. ఈ క్రమంలో రెండవ దఫా సీఎంగా ఉప ముఖ్యమంత్రి డీ.కే. శివకుమార్‌కు అవకాశం ఉంటుందనే ప్రచారం కొంతకాలంగా కొనసాగుతోంది.పార్టీ పెద్దలు, సిద్ధరామయ్య, ఆయన వర్గం ఈ ప్రచారాన్ని ఖండిస్తున్నప్పటికీ, ఊహాగానాలు మాత్రం ఆగడం లేదు. ఈ నేపథ్యంలో సిద్ధరామయ్య ఈ అంశంపై మరోసారి స్పందించారు. ఇటువంటి ప్రచారానికి ముగింపు పలికేలా పార్టీ అధిష్ఠానం ఒక నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.సిద్ధరామయ్య ఐదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని డీ.కే. శివకుమార్ చెబుతున్నప్పటికీ, ఆయన వర్గం ఎమ్మెల్యేల తీరు మాత్రం మరో విధంగా ఉంది. ప్రస్తుత కర్ణాటక కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై కేంద్ర మంత్రి కుమారస్వామి స్పందించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా తీవ్ర గందరగోళంలో ఉందని ఆయన అన్నారు. మరికొన్ని నెలల్లో అనూహ్య పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. కుమారస్వామి వ్యాఖ్యల నేపథ్యంలో సిద్ధరామయ్య అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు.

## ముంచుకొస్తున్న మరో తుపాను... రైతులను అప్రమత్తం చేసిన అచ్చెన్నాయుడు

- దక్షిణ అండమాన్ సముద్రంలో తీవ్ర అల్పపీడనం
- 48 గంటల్లో తుపానుగా మారే అవకాశం
- పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రైతులకు అచ్చెన్న సూచన



అమరావతి: రాష్ట్రానికి తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. దక్షిణ అండమాన్ సముద్రంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం, వాయుగుండంగా మారి రానున్న 48 గంటల్లో తుపానుగా బలపడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు తెలిపారు.పంట నష్టం జరగకుండా రైతులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. ముఖ్యంగా వరి కోతలు పూర్తిచేసిన రైతులు, తమ ధాన్యాన్ని తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు ప్రభుత్వం తరఫున రైతులకు ఉచితంగా టార్పలిన్ పట్టాలు పంపిణీ చేస్తున్నామని అచ్చెన్నాయుడు వెల్లడించారు. రైతులు జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించి వాటిని పొందవచ్చని తెలిపారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. సముద్రం అలజడిగా ఉన్నందున మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లరాదని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే వేటకు వెళ్లిన వారు వెంటనే తీరానికి తిరిగి రావాలని ఆదేశించారు. ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

# రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి: కలెక్టర్ లక్ష్మీశ

**జగ్గయ్యపేట**
రైతును రాజును చేసే పంచ సూత్రాలు..అయిదు విధానాలతో స్పష్టమైన కార్యాచరణ.రైతన్నా.. మీకోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.వచ్చే అయిదేళ్లలో రైతును రాజును చేసేందుకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రీటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే అయిదు విధానాలతో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.జిల్లా కలెక్టర్ లక్ష్మీశ వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో కలిసి పెనుగంచిప్రోలు మండలం, శనగపాడు రైతుసేవా కేంద్రంలో మంగళవారం జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతన్నా మీ కోసం కార్యక్రమం అమలు లక్ష్యాలను అధికారులు వివరించారు. ఆత్మీయులైన అన్నదాతలకు నా హృదయపూర్వక నమస్సులు మీరు పండించే ప్రతి గింజ, ప్రతి పంటా మన రాష్ట్రానికి బలం అంటూ వ్యవసాయ, అనుబంధ రంగాల వృద్ధికి ప్రభుత్వం చూపుతున్న చొరవను వివరిస్తూ గౌరవ ముఖ్యమంత్రి రాసిన లేఖను చదివి వినిపించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, చీడపీడల నియంత్రణ, సాగునీటి సక్రమ నిర్వహణ, వాతావరణ సూచనలు ఇలా వివిధ అంశాలు నిక్షిప్తమైన, రైతులకు ప్రయోజనకారిగా ఉండే ఏపీ ఏఐఎంఎస్ యాప్ గురించి కూడా వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సమాజంలో నేడు మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులను మార్చుకోవాలని, చిరుధాన్యాల సాగుతో పాటు ఉద్యాన పంటలపైనా దృష్టిసారించాలన్నారు. సాగుకు సాంకేతికత తోడైతే తిరుగుండదని అందుకే అగ్రీ టెక్ విధానాలను అనుసరించాలని సూచించారు. డ్రిప్, స్ప్రింకర్ల సేద్యాన్ని విస్తరించి, నీటి వినియోగ సామర్థ్యాన్ని 40 శాతం 50 వరకు పెంచి రైతు ఉత్పాదకతలో ప్రగతికి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. అన్నదాతలు అగ్రీప్రెన్యూర్‌గా ఎదగాలని.. తమ ఉత్పత్తులకు విలువను జోడిస్తే మార్కెట్లో అధిక ధరలు లభిస్తాయన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలుచేస్తున్న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్, పీఎం ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా తదితర పథకాలను సద్వినియోగం



చేసుకోవాలన్నారు. రైతులు పంటల సాగుతో పాటు పాడి పశువుల పెంపకంపైనా దృష్టిసారించడం ద్వారా అదనపు ఆదాయాలను పొందవచ్చన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యాన పంటల సాగును ఉచితంగా చేపట్టవచ్చని అందువల్ల రైతులు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, ప్రకృతి సేద్యం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# "చేతుల పరిశుభ్రత ఆరోగ్య విద్య" అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ రాం రాజగోపాల్ తాతయ్య

**జగ్గయ్యపేట**
డెటాల్ బనేగా స్వస్థ్ ఇండియా వారి సహకారంతో పెనుగంచిప్రోలు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో "చేతుల పరిశుభ్రత %-% ఆరోగ్య విద్య" పై అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలకు పంపిణీ చేయనున్న గోడ పత్రికలు , సోప్‌కిట్స్ మరియు ఉపాధ్యాయుల కరదీపికల ను ఈ రోజు 25-11-2025 న జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ నివాసంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరణ చేయబడింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాల దశలోనే పిల్లల్లో ఆరోగ్యంపై సరైన అవగాహన పెంపొందించటం అత్యంత అవసరం. ముఖ్యంగా చేతుల పరిశుభ్రత వంటి సాధారణ అలవాట్లు పిల్లలను అనేక వ్యాధుల నుండి దూరంగా ఉంచుతాయి. ఈ దిశగా డెటాల్ బనేగా స్వస్థ్ ఇండియా చేపడుతున్న కార్యక్రమం అభినందనీయము.పెనుగంచిప్రోలు మండలంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఈ గోడ పత్రికలు, సోప్‌కిట్స్ మరియు ఉపాధ్యాయుల కరదీపికలు ఉపయోగించి విద్యార్థులకు



నిరంతరంగా ఆరోగ్య విద్య అందించాలి. పరిశుభ్రమైన అలవాట్లు మాత్రమే కాదు, పాఠశాలల పరిశుభ్రత, తాగునీటి సదుపాయాల నిర్వహణపైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాము.పిల్లల ఆరోగ్యం అంటే గ్రామా%-%మండల ఆరోగ్యం. పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే మన ప్రాంతం అభివృద్ధి సాధ్యం. ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి మంచి కార్యక్రమానికి ప్రజలు, ఉపాధ్యాయులు, సంస్థలు కలిసికట్టుగా పనిచేస్తే మరింత మంచి ఫలితాలు వస్తాయి.ఈ సందర్భంగా మాట్లాడ ఁతూ, పెనుగంచిప్రోలు మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ పరిధిలో ఉండడంతో, మండల ంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేతుల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశు భ్రత పై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిరం తరం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. అదన ంగా, విద్యార్థుల్లో సృజనా త్మకతను పెంపొ ందిం చేందుకు చిత్రలేఖ నం మరియు సాం స్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహి స్తున్నామని, ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు మరింత ప్రోత్సాహంతో పాల్గొని, ఆరోగ్యకరమైన అలవా టులను అలవరుచుకుం టున్నారని పేర్కొన్నా రు.ఈ కార్యక్రమ ంలో పెనుగంచిప్రోలు మండల విద్యాశాఖాధికారి రవీందర్, ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ లక్ష్మీ, కర్నాటి రఘు, క్లస్టర్ కోఆర్డినేటర్ సైదులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు లేని బాపట్లగా చూడాలి

రాయల్ జర్నలిజం (బాపట్ల), : ప్రమాదాలు జరగని బాపట్ల గా ప్రతి ఒక్కరూ తీర్చిదిద్దాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవాధ్య క్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల కర్లపాలెం రహదారిలో సభ్యులు బీమా కోటేశ్వరరావు ఆర్థిక సహకా రంతో ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును మంగళవారం జంక్షన్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేజెండ్ల




శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో అత్యధిక సంఖ్యలో జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ప్రజలు మరణిస్తున్నారని,రోడ్డు ప్రమాదాల నివారించడానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కొంతమేర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తూ, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. బాపట్లలో నాలుగు వైపులా ప్రమాదాలు జరగకుండా తమ వంతు బాధ్యతగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తూ ప్రజలలో మరింత అవగాహన కల్పిస్తున్నామన్నారు. పోలీసులు,మోటార్ వాహనాల తనిఖీ అధికారులు నిరంతరం రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు కృషి చేస్తున్నారని అందులో భాగంగా ఆర్గనైజేషన్ సభ్యులు బీమా కోటేశ్వరరావు ఆర్థిక సహాయంతో బాపట్ల కర్లపాలెం రహదారిలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశామని చెప్పారు. బీమా కోటేశ్వరరావును ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బంౘ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల సురేష్, సంయుక్త కార్యదర్శి బొగ్గవరపు శివ,కోశాధికారి జోగి సువర్ణరాజు,విన్నకోట శ్రీనివాసరావు, బంౘ్రెడ్డి అంకమ్మ రావు, పెద్దమల్లు శ్రీకాంత్,సుబ్బారావు, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# మరుపిల్ల తిరుమలేష్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండ : నెట్టెం రఘురామ్



**జగ్గయ్యపేట**
ఈరోజు తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గం 53వ డివిజన్ పరిధిలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ పర్యటించారు. ఇటీవల ఆకస్మికంగా దివంగతులైన ఆంధ్రప్రదేశ్ నగరాల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ప్రజాసేవకు అంకితమైన నేత మరుపిల్ల తిరుమలేష్ నివాసానికి చేరుకుని, ఆయన భార్య శ్రీమతి కేదారేశ్వరీ ని, కుమారుడు సోహిల్ ని మరియు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ దుఃఖభరిత సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ మరుపిల్ల తిరుమలేష్ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేసిన నాయకుడని, ఆయన సేవలను పార్టీ ఎప్పటికీ మరువదని నగరాల అభివృద్ధికి విశేషమైన కృషి చేశారని దాన్ని గుర్తించి చంద్రబాబు నాయుడు నగరాల కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పదవి ఇచ్చి గౌరవించారని నాతో ఎంతో సన్నిహితంగా మెలిగే వారిని పదవి వచ్చిన కొద్దిరోజులకి ఇలా జరగటం బాధాకరమని తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా కుటుంబానికి అండగా నిలుస్తుంది అని పార్టీ తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తాం" అని నెట్టెం రఘురామ్ భరోసా కల్పించారు.తదుపరి తిరుమలేష్ చిత్రపటానికి పూలమాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. వారి ప్రజాసేవ, నిబద్ధత, పార్టీ పట్ల ఉన్న అంకితభావాన్ని కొనియాడుతూ, వారితో ఉన్న అనుబంధాన్ని నేతలతో గుర్తు చేసుకున్నారునగరాల అభివృద్ధికి ఆయన చేసిన క సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ పరామర్శ కార్యక్రమంలో సారీపల్లి రాధాకృష్ణ, సుకాశి కిరణ్ కుమార్, సోలంకి రాజకుమార్, బోగవల్లి నాగు, గుడెల శ్రీనివాసరావు, బెవర శ్రీనివాసరావు, రాళ్లపూడి మాధవ, బొల్లి ప్రసాద్, బూర కనకరావు, మరుపిల్ల ఎల్లాజీ, పైలా సతీష్, గంట రాజు తదితర నేతలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

# చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభం

**జగ్గయ్యపేట**
రైతు క్షేమమే దేశ క్షేమంగా భావించే మహోన్నతమైన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు చింతల సీతారామయ్య.కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కోటకు నాయకులు పెరిగచిప్రోలు మండల పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతల సీతారామయ్య మాట్లాడుతూ అన్నదాతకు లాభసాటి వ్యవసాయం కోసం సీఎం ప్రకటించిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు. అనే పంచ సూత్రాలపై అన్నదాతలకు అవగాహన కల్పించేందుకు కూటమి సర్కార్ నిర్వహిస్తున్న 'రైతన్నా... మీకోసం' కార్యక్రమం ప్రారంభించినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రైతులు సుభిక్షంగా ఉండేలా ఎన్నో ప్రణాళికలు సృష్టించారని రైతు క్షేమమే దేశ క్షేమంగా భావించే మహోన్నతమైన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు ని తెలిపారు ఈ కార్యక్రమంలో %ూాణ% సి ష్ భవాని,గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్,రైతు నాయకులు సొసైటీ చైర్మన్ కర్ల వెంకట నారాయణ,మాదినేని వెంకటరావ్,బీసీ సెల్ కొలిపాక బ్రహం,చుంచు రమేష్,జడ్పీటీసీ గజ్జి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, నలపనేని కొండ, కర్ల నాగేశ్వరావు, వెల్ది శ్రీనివాస్ రావు, నూతలపాటి కృష్ణ ముళ్లపాటి రాము,దేవరాశెట్టి రాంబాబు, చేని కొండ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# వయస్సు పైబడిందని పారిశుద్ధ్య కార్మికులను తొలగించడం దారుణం

## ఇప్పటీ వరకు తొలగించిన కార్మికులకు ఏ బెనిఫిట్స్ ఇచ్చారో బహిర్గతం చేయాలి - సిపిఐ రాష్ట్ర సభ్యులు జూనెబోయిన శ్రీనివాసరావు

**జగ్గయ్యపేట**
జగ్గయ్యపేట మున్సిపాలిటీలో గత పది సంవత్సరాల పైబడి అవుట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులుగా సుమారు 123 మంది పనిచేస్తున్నారు. తొర్రగుంటపాలెం మున్సిపాలిటీలో కలవడం జనాభా పెరగడం జరిగింది.దీనితో అప్పటి స్థానిక శాసన సభ్యులు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకొని కొత్తగా సుమారు 21 మంది అవుట్ సోర్సింగ్ కార్మికులను విధులలోకి తీసుకోవడం జరిగింది.దీనితో జగ్గయ్యపేట మున్సిపాలిటీ కి సుమారు 144 మంది పారిశుద్ధ్య కార్మికులు అవుట్ సోర్సింగ్ క్రింద పని చేయాల్సి ఉంది.అవుట్ సోర్సింగ్ కార్మికుల భద్రత కోసం గత ప్రభుత్వం ఆప్కాస్ ని ఏర్పాటు చేయడం జరిగింది.అరవ సంవత్సరాల వయస్సు పైబండిదనే కారణంతో ఎటువంటి నోటీసులు కార్మికులకు ఇవ్వకుండా విధుల నుండి సుమారు 7 మంది తొలగించి,వారి పొట్ట కొట్టడం దారుణం,ఇదేనా కార్మికుల పట్ల చిత్తశుద్ధి,ఇదేనా కార్మికుల శ్రేయస్సు చూడటమని సిపిఐ రాష్ట్ర సభ్యులు జూనెబోయిన శ్రీనివాసరావు మున్సిపాలిటీ పాలక మండలి పై



విరుచుకుపడ్డారు.స్వచ్ఛ భారత్ మరియు స్వచ్ఛ ఆంధ్రా పేరుతో కోట్ల రూపాయలు మున్సిపాలిటీ కి తీసుకొని రావడం,పని చేసే కార్మికులకు ఎటువంటి నోటీసులు బెనిఫిట్స్ ఇవ్వకుండా వారిని వేదించి, మున్సిపాలిటీ పాలక మండలి సమావేశంలో తీర్మానించి తొలగించడం అంటే మున్సిపాలిటీ అవుట్ సోర్సింగ్ కార్మికుల పట్ల ఉన్న చిన్నచూపు ప్రజలందరికి అర్థం అవుతుంది.రెగ్యులర్ ఉద్యోగులు రిటైర్మెంట్ అవ్వాల్సి వస్తే వారికి ముందుగానే విరామ సమయం తెలుస్తుందని,వారి విరామ అనంతరం ప్రభుత్వం నుండి పలు బెనిఫిట్స్,ఫించన్ అందుతుందని ఆయన అన్నారు.వయస్సుతో సంబంధం లేకుండా పనిచేసే వారిని మున్సిపాలిటీ పాలక మండలి ఏవిధంగా తొలగిస్తుందని ఆయన అన్నారు.కార్మికులను తొలగించే సమయంలో వారి సర్వీస్ ను దృష్టిలో పెట్టుకొని పాలక మండలి వారికి పది లక్షల రూపాయలు ఇస్తామని తీర్మానాన్నించ లేకపోయిందని ఆయన అన్నారు.ఇప్పటి వరకు విధుల నుండి తొలగించిన వారిలో ఎంతమందికి ప్రావిడెంట్ ఫండ్ (పియఫ్),ఇయస్ఐ ఇతర బెనిఫిట్స్ ఇచ్చారో మున్సిపల్ పాలక మండలి బహిర్గతం చేయగలుగుతారా అని పాలక మండలికి ఆయన సవాల్ విసిరారు.పది రోజులలో వయస్సు పైబడిందని కారణంతో తొలగించిన వారిని విధులోకి తీసుకోకపోతే కార్మికులు చేయబోయ్యే పెద్ద ఎత్తు ఆందోళనకి సిపిఐ పార్టీ పూర్తిగా కార్మికుల పక్షాన నిలబడి పోరుబాట చేయడం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జూనెబోయిన శ్రీనివాసరావు అన్నారు.

# జగ్గయ్యపేట తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సేవా సంస్థల పనితీరును బలోపేతం చేయడం కోసం శాసనసభ్యులు ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు మరియు సంబంధిత శాఖలను పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మంగళవారం (25వ తేదీ) ఉదయం స్థానిక నాయకులతో కలిసి జగ్గయ్యపేట తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్శన సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రెవెన్యూ అంశాలపై అధికారులు, సిబ్బందితో చర్చించి ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించే విధానంపై సూచనలు ఇచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా సమీక్షించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కట్టా వెంకట నరసింహారావు, యానాల గోపీచంద్, కానూరి కిషోర్, దోగుపర్తి విష్ణు, గుమ్మ వెంకటేష్ మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు , రైతులు పాల్గొన్నారు.

# అమరావతికి ధీటుగా విజయవాడ అభివృద్ధి పురోగతి రూ.2వేల కోట్ల అంచనాతో తయారవుతున్న డిపిఆర్

విజయవాడ నవంబర్ 25:రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి వేగానికి సరితూగేలా విజయవాడ నగరాన్ని తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నదని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. నగర మౌలిక వసతుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రూ.93.08 లక్షల వ్యయంతో తూర్పు నియోజకవర్గం 8వ డివిజన్ పాత ఐదో నెంబర్ మార్గంలో మెట్రోపాలిటన్ హోటల్ వద్ద వెయ్యి మీటర్ల డ్రెయిన్ నిర్మాణ పనులకు మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ శంకుస్థాపన చేశారు.ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ లకు స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి ఘన స్వాగతం పలికారు. వర్షపు నీటి డ్రైను నిర్మాణ పనులకు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ నగరాన్ని పూర్తిస్థాయిలో మార్చేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారని, స్ట్రామ్‌వాటర్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా వ్యవస్థలను సమూలంగా మెరుగుపరచాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ లక్ష్యంతో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సుమారు రూ.2,000 కోట్ల డీపీఆర్ సిద్ధమవుతోందని వివరించారు. ఈ ప్రణాళిక అమలు అయితే నగరంలో వర్షం పడినప్పుడు చుక్క నీరు కూడా రోడ్డు మీద నిల్వ ఉండకుండా నగరానికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని, కొండప్రాంతాల్లో కూడా మంచి నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రత్యేక నిధులతో పెద్దఎత్తున రోడ్లు, డ్రెయిన్ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. . అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ నగర అభివృద్ధిని సమగ్రంగా తీర్చిదిద్దేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో డీపీఆర్ సిద్ధమవుతున్నదని, వచ్చే రెండేళ్లలో మొత్తం రోడ్లను, ప్రధాన డ్రెయిన్ వ్యవస్థలను, స్ట్రామ్‌వాటర్ లైన్లను, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా పునరుద్ధరించే దిశగా చర్యలు జరుగుతున్నాయని తెలిపారు.విజయవాడ రాజధాని ప్రాంతంగా ప్రకటించబడిన తర్వాత కనకదుర్గమ్మ ఫ్లైఓవర్, బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్ వంటి అనేక ప్రాజెక్టులు అమలయ్యాయి. అయితే మధ్యలో వచ్చిన ఐదేళ్ల గ్యాప్ ద్వారా రాష్ట్రంలో ఎంత వినాశం, ఎంత విధ్వంసం జరిగిందో అందరికీ తెలుసునన్నారు. ఈ ఐదేళ్ల గ్యాప్‌లో నగరం ఎదుర్కొన్న సమస్యలను ఇప్పుడు ప్రణాళికాబద్ధంగా పూడ్చి మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తున్నామని



తెలిపారు. 2029 నాటికి విజయవాడను అన్ని విధాలుగా పరిశుభ్రంగా, ఆధునికంగా, దేశంలో ఆదర్శ నగరంగా మార్చాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో అడుగులు వేస్తున్నామని స్పష్టం చేశారు.ఇందుకు సంబంధించి ఎంపీ కేశినేని శివనాథ్, విజయవాడ ఎమ్మెల్యేల సలహాలు సూచనలతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ తన డివిజన్ అభివృద్ధి విషయంలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్ ,ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రతి నిత్యం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. డివిజన్ అభివృద్ధి పనులకు స్థానికులు, నివాసితులు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ ప్రెసిడెంట్ కొత్తపల్లి రమేష్, క్లస్టర్ ఇన్చార్జ్ సొంగా సంజయ్ వర్మ, శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరిపి ఈశ్వర్, డివిజన్ మాజీ ప్రధానకార్యదర్శి మల్లెల రామకృష్ణ, బూత్ కన్వీనర్లు మండవ దుర్గా భవానీ, కర్ర సురేష్ , రమణి, మాజీ డివిజన్ అధ్యక్షుడు మెరకనపల్లి నాగేశ్వరరావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు చలసాని రమణ, టిడిపి లీగల్ సెల్ నాయకులు యెర్నేని వేదవ్యాస్ , టి.ఎన్.టి.యు.సి జిల్లా కార్యదర్శి బద్దూరి వీరారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి దోమకొండ రవి, టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర నాయకులు రేపాకుల శ్రీనివాస్, సర్కిల్ 3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, డి.ఈ శాంత కుమార్, స్థానికులు అరుణ , సురేంద్ర, నాగేశ్వరరావు, మనోహర్ ప్రసాద్, జగదీష్, శివయ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే



**నందిగామ**

చింతలపాడు గ్రామం నందు మంగళవారం నాడు తుంగం ఏడుకొండలు గారి కుమార్తె వివాహ వేడుకకు హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య . ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిమెట్ల గ్రామపంచాయతీ మంచినీటి స్కీమ్ పునః ప్రారంభం..



**నందిగామ**

గుడిమెట్ల గ్రామపంచాయతీ పరిధిలో మరమ్మత్తులు పూర్తి అయిన మంచినీటి స్కీమ్‌ను మంగళవారం నాడు గ్రామ సర్పంచ్, కూటమి నేతలు మరియు అధికారులు సమక్షంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య లాంఛనంగా పునః ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు చేపడుతూ, నీటి సరఫరా వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తామని భరోసా ఇచ్చారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వాములయ్యే సంస్థలు మరియు ప్రజాప్రతినిధుల సహకారం కీలకమని పేర్కొన్నారు.మంచినీటి స్కీమ్ మరమ్మత్తులకు అవసరమైన సహకారం అందించిన క్రక్స్ బయో ఇథనాల్ కంపెనీ ప్రతినిధులకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక బాధ్యతగా సంస్థ అందించిన సహాయం వల్ల గ్రామ ప్రజలకు మేలు చేకూరుతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కూటమి నాయకులు, సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పునః ప్రారంభంతో గ్రామంలో తాగునీటి సరఫరా సమస్యలు పరిష్కారమై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## అయ్యప్ప సన్నిధానం ఆధ్వర్యంలో నిత్యాన్నదానం



**స్వామి సన్నిధానం అయ్యప్ప స్వాములు**

**హైదరాబాదు, నవంబర్ 25**

నిజాంపేట్ అయ్యప్ప స్వామి సన్నిధానం ఆధ్వర్యంలో ఈ రోజు అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం బిక్ష కార్యక్రమం జరిగింది. పలువురు అయ్యప్ప స్వాములు బిక్ష తీసుకున్నారు. అన్నదాతలకు ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు శాలువాలు కప్పి సత్కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతం కుమార్ శర్మ అయ్యప్ప స్వాములతో పూజలు చేయించారు.



**అన్నదాతలను శాలువాతో సత్కరిస్తున్న ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతం కుమార్ శర్మ**



**అయ్యప్ప స్వాములకు బిక్ష వడ్డిస్తున్న చిత్రం**

# ఆల్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులకు సత్కారం

భీమవరం నవంబర్ 25 భీమవరం ఆల్ వాకర్స్ అసోసియేషన్ (2026-28 సంవత్సరాలు) నూతన కార్యవర్గ సభ్యులను మంగళవారం మార్నింగ్ కాఫీ క్లబ్ అధ్వర్యంలో సత్కరించారు. అధ్యక్షులు భీమాల శ్రీరామూర్తి, కార్యదర్శి మెంటే పూర్ణచంద్రరావు, కోశాధికారి బొడ్డు ప్రసాద్ లను సత్కరించారు. క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు,కో కన్వీనర్ ఓలేటి శ్రీనివాస్, పిఆర్ఓ భట్టిప్రోలు శ్రీనివాసరావు, మానేపల్లి రవి చిన్నారావు, కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని, పదవులు బాధ్యతలను మరింత



పెంచుతాయన్నారు. నడక పరుగు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. సత్కార గ్రహీతలు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పని చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కారుమూరి సత్యనారాయణ మూర్తి, కోట్ల నాని, తటవర్తి నారాయణ,చవ్వా శ్రీనివాస సుబ్బారావు, బంగారు ప్రసాద్, సంకా బాబు, గుండు సుమూర్తి, కురిశెట్టి కాశి, కంచర్ల భాస్కరరావు గుప్త,బాయ్స్ శ్రీనివాస్, బొండాడ బంగారాజు, కొల్లేపర్ల సుబ్బారావు, అల్ వాకర్స్ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



నవంబర్ 25

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులునారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సేవా సంస్థల పనితీరును బలోపేతం చేయడం కోసం శాసనసభ్యులు ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు మరియు సంబంధిత శాఖలను పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మంగళవారం (25వ తేదీ) ఉదయం స్థానిక నాయకులతో కలిసి జగ్గయ్యపేట తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్శన సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రెవెన్యూ అంశాలపై అధికారులు, సిబ్బందితో చర్చించి ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించే విధానంపై సూచనలు ఇచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా సమీక్షించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కట్టా వెంకట నరసింహారావు, యానాల గోపీచంద్, కానూరి కిషోర్, డోగుపర్తి విష్ణు, గుమ్మ వెంకటేష్ మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు , రైతులు పాల్గొన్నారు.

## రైతు క్షేమమే దేశ క్షేమంగా భావించే మహోన్నతమైన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు



**పెనుగంచిపోలు**

రైతు క్షేమమే దేశ క్షేమంగా భావించే మహోన్నతమైన వ్యక్తి నారాచంద్రబాబునాయుడుచి ంతలసీతారామయ్యకూట మిప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కోటకు నాయకులు పెరిగచిప్రోలు మండల పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతలసీతారామ య్యమాట్లాడుతూ అన్నదాతకు లాభసాటి వ్యవసాయం కోసం సీఎం ప్రకటించిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు. అనే పంచ సూత్రాలపై అన్నదాతలకు అవగాహన కల్పించేందుకు కూటమి సర్కార్ నిర్వహిస్తున్న 'రైతన్నా... మీకోసం' కార్యక్రమం ప్రారంభించినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రైతులు సుభిక్షంగా ఉండేలా ఎన్నో ప్రణాళికలు సృష్టించారని రైతు క్షేమమే దేశ క్షేమంగా భావించే మహోన్నతమైన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు ఈ కార్యక్రమంలో %ూణ% సి ష్ భవాని,గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్,రైతు నాయకులు సొసైటీచైర్మన్కర్లవెంకటనారాయణ,మాదినేని వెంకటరావ్,బీసీ సెల్ కొలిపాక బ్రహం,చుంచు రమేష్,జడ్పీటీసీ గజ్జి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, నలపనేని కొండ, కర్ల నాగేశ్వరావు, వెల్ది శ్రీనివాస్ రావు, నూతలపాటి కృష్ణ ముళ్లపాటి రాము,దేవరాశెట్టి రాంబాబు, చేని కొండ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ టు పీజీ వరకు చదివారా.. మీకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగాలు.. రెడీగా ఉండండి



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. 'కౌశలం' సర్వే ద్వారా పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన వారికి వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగాలు కల్పించనుంది. సచివాలయాల్లోనే ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించి, అర్హత సాధించిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. వెబ్ కెమెరాలు, హెడ్ ఫోన్లు సిద్ధం చేశారు. త్వరలోనే ఎంపిక ప్రక్రియ మొదలవుతుందని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ సర్కార్ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు 'కౌశలం' పేరుతో సర్వే నిర్వహించింది. పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన వారి వివరాలను సేకరించిన సంగతి తెలిసిందే. తాజాగా 'వర్క్ ఫ్రం హోం' విధానంలో ఉద్యోగాల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ ప్రక్రియలో భాగంగా, ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించడానికి అవసరమైన వెబ్ కెమెరాలు, హెడ్ ఫోన్లను ఇప్పటికే అందుబాటులోకి తెచ్చారు. ప్రతి సచివాలయంలో ఇద్దరు సిబ్బందికి ఆన్‌లైన్ నమూనా పరీక్షలు నిర్వహించి, వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. ఈ పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి. అర్హత సాధించిన అభ్యర్థులకు వారి ఫోన్ నంబర్లకు లేదా ఈ-మెయిల్ ఐడీలకు ఉద్యోగ నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని పంపనున్నారు. ఈ ప్రక్రియ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని భావిస్తున్నారు.ఏపీ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పించడానికి.. 'కౌశలం' సర్వే ద్వారా విద్యార్హత ఆధారంగా వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగాలు కల్పిస్తుంది. పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన అభ్యర్థుల వివరాలను సేకరించారు. ఈ సర్వేలో భాగంగా, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అభ్యర్థుల విద్యార్హతలను నమోదు చేసుకున్నారు. వారి వద్ద సొంత కంప్యూటర్, ల్యాప్‌టాప్, ఇంటర్నెట్ సదుపాయం, పని చేసుకోవడానికి ప్రత్యేక గది వంటివి ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సమాచారం అంతా ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఇప్పుడు, ఈ విద్యార్హత ఆధారంగానే సచివాలయాల్లోనే ఆన్‌లైన్ ఎంపిక పరీక్షలు నిర్వహించనున్నారు. అభ్యర్థులు చదువుకున్న చదువుకు తగ్గట్టుగా ఉద్యోగం వస్తుంది. కంపెనీలకు ఎలాంటి ఉద్యోగులు కావాలో, ఆ అవసరాలకు తగ్గట్టుగా ఈ భర్తీ ప్రక్రియ జరుగుతుంది. 'కౌశలం' (వర్క్ ఫ్రం హోం)లో ఇప్పటికే తమ పేర్లు నమోదు చేసుకున్న అభ్యర్థుల కోసం ప్రభుత్వం త్వరలోనే ఎంపిక ప్రక్రియను ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఈ పరీక్షలు ఇంటికి దగ్గరలో ఉన్న సచివాలయాల్లోనే జరుగుతాయి. కాబట్టి, ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది. త్వరలోనే పరీక్షలపై పూర్తి స్థాయిలో క్లారిటీ వస్తుందంటున్నారు.

# శివుడిపై ఎంత భక్తి.. ఏపీలోని ఆలయానికి హైదరాబాద్ మహిళ భారీ విరాళం



అమరావతి : మహానందిలో నూతనంగా నిర్మిస్తున్న నందీశ్వర సదనం కోసం హైదరాబాద్‌కు చెందిన %చీ=×% సరోజ భారీ విరాళం అందజేశారు. ఆమె ఏకంగా రూ. 1.25 కోట్లు విరాళం ప్రకటించారు. ఇదిలా ఉండగా, ఏపీలో మహిళలకు ఉచిత బస్సు పథకం ఎంతో మేలు చేస్తోంది. కార్తీక మాసంలో లక్షలాది మంది మహిళలు ఈ పథకాన్ని ఉపయోగించుకుని శ్రీశైలం, మహానంది వంటి పుణ్యక్షేత్రాలను సందర్శించి భారీగా లబ్ధి పొందారు.నంద్యాల జిల్లాలోని మహానంది పుణ్యక్షేత్రంలో నూతనంగా నందీశ్వర సదనం నిర్మిస్తున్నారు. మహానంది దేవస్థానం ఆధ్వర్యంలో రూ. 10.50 కోట్ల వ్యయంతో నందీశ్వర సదనం నిర్మాణం జరుగుతోంది. ఈ నిర్మాణానికి పలువురు భక్తులు ముందుకొచ్చి విరాళా లను అందజేస్తున్నారు. తాజాగా నందీశ్వర సదనం మొదటి అంతస్తు నిర్మాణానికి హైదరా బాద్‌కు చెందిన భక్తురాలు, %చీ=×% సరోజ భారీ విరాళం అందజేశారు. సరోజ ఏకంగా రూ. 1.25 కోట్లు నందీశ్వర సదనం నిర్మాణానికి విరాళంగా ప్రకటించారు.ఈ కార్యక్రవ ంలో ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, ఏఈవో ఎర్రమల మధు, వేద పండితులు రవిశంకర అవధాని, హనుమంతరాయ శర్మ పాల్గొన్నారు. దాత సరోజను, ఆమె బంధువు లను దేవస్థానం పండితులు, అధికారులు శేషవస్త్రాలతో సత్కరించి, జ్ఞాపికను బహూకరి ంచారు. మొత్తం రూ. 10.50 కోట్లతో నిర్మిస్తున్న ఈ సదనం నిర్మాణంలో ఆమె ఈ భారీ మొత్తాన్ని అందించడానికి ముందుకొచ్చారు. ఈ మేరకు ఆమె అంగీకార పత్రాలను దేవస్థా నం అధికారులకు అందజేశారు.ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం మహి ళలకు ఎంతో మేలు చేస్తోంది. ముఖ్యంగా కార్తీక మాసంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో లక్షలాది మంది మహిళలు ఈ పథకాన్ని ఉపయోగించుకుని శ్రీశైలం, మహానంది వంటి పుణ్యక్షేత్రాలను సందర్శించారు. ఆర్టీసీ బస్సులు మహిళా ప్రయాణికులతో నిండిపోయాయి. కార్తీక మాసంలో కర్నూలు జిల్లాలో 12.50 లక్షల మంది మహిళలు, నంద్యాలలో 28.8 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు. అక్టోబరు 23 నుంచి నవంబరు 18 వరకు జరిగిన ఈ యాత్రలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.కర్నూలు, పత్తికొండ, ఎమ్మిగనూరు వంటి ప్రాంతాల నుంచి 9.50 లక్షల మంది శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. ఈ ప్రయాణంలో ప్రతి బస్సులో సీట్లన్నీ బస్టాండ్‌లోనే నిండిపోయాయి. బస్టాండ్‌లోనే బస్సులన్నీ నిండిపోవడం ప్రయాణికుల ఆసక్తిని తెలియజేస్తుంది. శ్రీశైలం వెళ్లిన మహిళా ప్రయాణికులకు ఒక్కొక్కరికి సగటున రూ. 500 వరకు, ఇతర పుణ్యక్షేత్రాలకు వెళ్లిన వారికి రూ. 100- 200 వరకు లబ్ధి పొందారిని అధికారులు పేర్కొన్నారు. అలాగే నంద్యాల- మహానంది, యాగంటి, అహోబిలం రూట్‌లో 8.90 లక్షల మంది లబ్ధి పొందారు.

# జగన్ ప్రభుత్వ హయాంలో నమోదైన కేసులో చంద్రబాబుకు ఊరట.. నో చెప్పిన ఏసీబీ కోర్టు




అమరావతి : అమరావతి అసైన్డ్ భూముల కేసులో చంద్రబాబుకు ఊరట లభించింది. జర్నలిస్ట్ కె బాలగంగాధర్ తిలక్ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. ఫిర్యాదుదారుడు, బాధితుడు కాదని కోర్టు స్పష్టం చేసింది. సీఐడీ నమోదు చేసిన రెండు కేసులను మూసివేయడానికి అధికారులు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుందని చెబుతున్నారు. ఇది చంద్రబాబుకు ఉపశమనం కలిగించే అంశం. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. గత వైఎస్సార్‌సీపీ హయాంలో నమోదైన కేసులో అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబుకు ఊరట లభించింది. అమరావతి అసైన్డ్ భూముల విషయంలో జర్నలిస్ట్ కె బాలగంగాధర్ తిలక్ దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరించింది. అమరావతిలో అసైన్డ్ భూముల కొనుగోలులో అక్రమాలపై సీఐడీ నమోదు చేసిన కేసుల్లో తిలక్ ఫిర్యాదుదారు కాదని.. బాధితుడూ కాదని కోర్టు స్పష్టం చేసింది. గత ప్రభుత్వం 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ భూముల కొనుగోళ్లపై సీఐడీలో రెండు కేసులు నమోదు చేసింది. యల్లమాటి ప్రసాద్‌కుమార్, నల్లూరు రవికిరణ్ అనే వ్యక్తుల ఫిర్యాదుల ఆధారంగా ఈ కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో చంద్రబాబుతో సహా మరికొందరిని నిందితులుగా పేర్కొన్నారు. అసైన్డ్ భూముల కొనుగోలు విషయంలో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలపైనే సీఐడీ కేసులు నమోదు చేసింది. తాజాగా చంద్రబాబుపై సీఐడీ అమరావతి అసైన్డ్ భూముల విషయంలో నమోదు చేసిన రెండు కేసులను మూసివేయడానికి అధికారులు సిద్ధమవుతున్నారని తెలిసిందంటూ.. జర్నలిస్ట్ తిలక్ మరోసారి విజయవాడ ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. అమరావతి అసైన్డ్ భూములకు సంబంధించి నమోదు చేసిన కేసుల దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని తాను హైకోర్టులో దాఖలు చేసిన పిల్ పెండింగ్‌లో ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సీఐడీ అధికారులు ఆ కేసులను మూసివేయడానికి పిటిషన్లు దాఖలు చేస్తే, వాటిపై కోర్టు ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వొద్దని తిలక్ తన పిటిషన్‌లో కోరారు. అయితే, ఏసీబీ కోర్టు ఆయన పిటిషన్‌ను పరిశీలించి, దానిని వెనక్కి పంపింది. ఒకవేళ సీఐడీ ఏసీబీ కోర్టులో ఈ కేసుల్ని మూసివేయడానికి సీఐడీ క్లోజర్ పిటిషన్‌లు దాఖలు చేస్తే చంద్రబాబుకు ఊరట దక్కే అవకాశం ఉందంటున్నారు. అలాగే తిలక్ వేసిన పిటిషన్‌ను కోర్టు తిరిగి ఇచ్చేయడంతో రిలీఫ్ దక్కింది.. లేకపోతే మళ్లీ ఈ వ్యవహారం మొదటికి వచ్చేది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబుపై వరుసగా కేసులు నమోదయ్యాయి. చంద్రబాబుపై స్కిల్ డెవలప్‌మెంట్, ఇసుకలో అక్రమాలు, రాజధాని భూముల అంశం, మద్యం వ్యవహారం.. ఇలా సీఐడీ పలు కేసులు పెట్టింది. స్కిల్ కేసులో చంద్రబాబు జైల్లో కూడా ఉన్నారు.. ఆ తర్వాత బెయిల్ వచ్చింది. మరికొన్ని కేసుల్లో కూడా సుప్రీం కోర్టు నుంచి బెయిల్ దక్కింది. అయితే ఆ కేసుల విచారణ ప్రస్తుతం విజయవాడ ఏసీబీ కోర్టులో కొనసాగుతోంది. అయితే కొందరు ఈ కేసుల్ని సీబీఐకి అప్పగించాలంటూ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.. వాటి విచారణ కూడా కొనసాగుతోంది. తాజాగా రాజధాని అసైన్డ్ భూముల కేసు అంశం మళ్లీ చర్చకు వచ్చింది.

# సంక్రాంతికి సొంతూరికి వెళ్దామనుకుంటున్నారా.. మీకో బ్యాడ్‌న్యూస్, ఈసారి ఊరెళ్లడం కష్టమేనా!



అమరావతి : సంక్రాంతికి ఊరెళ్లాలనుకునేవారికి ప్రైవేట్ ట్రావెల్స్ షాకిస్తున్నాయి. రైల్వే, ఆర్టీసీ జనవరి కోటా టికెట్లు నిమిషాల్లోనే అయిపోవడంతో, ప్రైవేట్ బస్సుల్లో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. హైదరాబాద్ నుంచి విజయవాడకు రూ. 3వేలు, చెన్నై నుంచి రూ. 3500 వరకు వసూలు చేస్తున్నారు. కుటుంబంతో వెళ్లాలంటేనే లక్షల్లో ఖర్చవుతుం డటంతో, చాలామంది ప్రయాణంపైనే ఆలోచిస్తున్నారు. అయితే జనాలు మాత్రం సంక్రాంతి సమయంలో ఏపీ, తెలంగాణ ఆర్టీసీ నడిపే ప్రత్యేక సర్వీసులపై స్పష్టత కోసం ఎదురుచూస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి హడావిడి మొదలైంది.. అదేంటి నవంబర్‌లోనే సంక్రాంతి సందడి అనుకుంటున్నారా. అవును నవంబర్ నుంచే సంక్రాంతి కోసం జనాలు ప్రిపేర్ అవ్వాలి మరి. ప్రతి ఏటా నవంబర్ నెలలో జనవరి నెలకు సంబంధించిన రైల్వే, ఆర్టీసీ బస్సు టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదలవుతాయి. అలా టికెట్లు రిలీజ్ అవుతాయో, లేదో ఇలా హాట్ కేకుల్లా అయిపోతాయి. ఈ ఏడాది కూడా జనవరి నెల కోటా విడుదల కాగా.. కేవలం నిమిషాలు, గంటల వ్యవధిలోనే టికెట్లు బుక్ అయ్యాయి. చాలా వరకు వెయిటింగ్ లిస్టులు కనిపిస్తున్నాయి.. ఆర్టీసీ బస్సుల్లో అయితే సీట్లన్నీ ఫుల్ అయ్యాయి. రైలు టికెట్లు, ఆర్టీసీ బస్సుల్లో సీట్లు బుక్ కావడంతో జనాలు ప్రైవేట్ ట్రావెల్స్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఛాన్స్ దొరికిందిలే అనుకుని ప్రైవేట్ ట్రావెల్స్ కూడా టికెట్ ధరల మోత మోగిస్తున్నాయి. సంక్రాంతికి ప్రధానంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రాకు వెళ్లే జనాలు ఎక్కువమంది ఉంటారు.. బెంగళూరు, చెన్నై నుంచి కూడా వెళుతుంటారు. ఆయా రూట్లలో బస్సు టికెట్లను అమాంతం పెంచేశారు.. ఏకంగా రూ. 3వేలు, రూ. 5వేలు చొప్పున ఆన్‌లైన్‌లో ధరలు కనిపిస్తున్నాయి. ప్రధానంగా హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లాలనుకునేవారికి ప్రైవేట్ ట్రావెల్స్ షాకిచ్చాయి. కొన్ని ట్రావెల్స్ రూ. 3వేలు, కొన్ని ట్రావెల్స్ అంతకు మించి వసూలు చేస్తున్నాయి. అది కూడా ఇది నాన్ ఏసీ సీటు మాత్రమే కావడం విశేషం. అదే ఆర్టీసీలో హైదరాబాద్ నుంచి విజయవాడ వెళితే రూ. 450 మాత్రమే. చెన్నై నుంచి విజయవాడకు అయితే ట్రావెల్స్ బస్సు టికెట్ ధర రూ. 3500 వరకు ఉందంటున్నారు. ఈ ధరలపై ప్రైవేట్ ట్రావెల్స్‌ను ప్రశ్నించినా ఫలితం లేదు.. ఇంకా లేట్ చేస్తే ధరలు పెరుగుతాయనే భయంతో ముందే బుక్ చేసుకుంటున్నారు.ప్రైవేట్ ట్రావెల్స్ దెబ్బకు సంక్రాంతికి ఇంటికి వెళ్లాలంటేనే ఆలోచించాల్సి వస్తోంది. ఎందుకంటే ఫ్యామిలీ మొత్తం రూ. 3వేల చొప్పున టికెట్ కొనుక్కుని వెళ్లడం ఆర్థికంగా భారమనే చెప్పాలి. నలుగురు ఉంటే ఒక్కొక్కరికి రూ. 3వేల చొప్పున రూ. 12 వేలు చెల్లించాల్సి ఉంటుంది. అంత ఖర్చు చేసి ఊరు వెళ్లడం అవసరమా అని కొందరు ఆలోచిస్తుండగా.. కొందరు మాత్రం రూ. 3వేలు అయినా సరే టికెట్లు బుక్ చేసుకుంటున్నారు. సంక్రాంతికి వెళితే పండగ ఖర్చు ఏమో కానీ.. ఈ ప్రయాణాల కోసం వేలకు, వేలు ఖర్చు చేయాల్సి వస్తోంది. సంక్రాంతికి దాదాపు నెలన్నర సమయం ఉంది.. ముందే ఇలా ప్రైవేట్ ట్రావెల్స్ టికెట్ ధరల్ని పెంచేశా యి. చాలామంది అప్పటికి పరిస్థితి ఎలా ఉంటుందేమోనని ముందే టికెట్లు బుక్ చేసుకుంటున్నారు.వాస్తవానికి ఏపీఎస్ఆర్టీసీ, తెలంగాణ ఆర్టీసీ ప్రతి ఏటా బస్సుల్ని నడుపుతుంది. కానీ ఆ బస్సులపై ఇప్పటి వరకు క్లారిటీ లేదు.. ఆర్టీసీ కూడా నవంబర్‌లోనే ప్రత్యేక సర్వీసులపై క్లారిటీ ఇస్తే బావుంటుంది అంటున్నారు. కానీ ఆర్టీసీ వచ్చే నెలలో ఈ బస్సులపై క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంటుంది.. అయితే ఆర్టీసీ డిమాండ్‌కు తగిన విధంగా ప్రత్యేకంగా బస్సు సర్వీసుల్ని నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. సంక్రాంతికి ఊరు వెళతారు బానే ఉంది.. మరి తిరుగు ప్రయాణం సంగతేంటనే భయం కూడా జనాల్ని వెంటాడుతోంది. మొత్తం మీద సంక్రాంతికి ఊరెళ్దామని ప్లాన్ చేసుకుంటున్నవారికి ఇది బ్యాడ్‌న్యూస్.. ఈసారి ఊరెళ్లడం కష్టమేనా అంటూ జనాలు నీరసపడిపోతున్నారు.

# ఏపీలో మారనున్న ఆ జిల్లా రూపురేఖలు.. శరవేగంగా రైల్వే లైన్ల పనులు



అమరావతి : ఉమ్మడి విజయనగరం జిల్లా అభివృద్ధిలో రైల్వే కీలక పాత్ర పోషిస్తోంది. ప్రజల రాకపోకలతో పాటు సరకు రవాణాకు ఉపయోగపడుతోంది. ఈ క్రమంలో అదనపు రైల్వే లైన్లకు కేంద్రం ప్రణాళికలు రూపొందించగా నిధులు మంజూరు అయ్యాయి. అందులో మూడు, నాలుగో లైన్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. రాయగడ్ (ఝూర్సుగూడ) నుంచి విజయనగరం వరకు మూడో లైన్, కొత్తవలస నుంచి విజయనగరం వరకు నాలుగో లైన్ పనులు కొనసాగుతు న్నాయి. ఈ లైన్లు అందుబాటులోకి వస్తే.. ఈ మార్గాల్లో మరిన్ని రైళ్లు నడిచే అవకాశం ఉంది. తద్వారా రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. ఉమ్మడి విజయనగరం జిల్లా రూపురేఖలు మార్చేలా.. అదనపు రైల్వే లైన్ల పనులు శరవేగంగా సాగుతున్నాయి. జిల్లాలో అభివృద్ధికి రైల్వే కీలక మార్గంగా ఉంది. ప్రజలు రాకపోకలు సాగించేందుకు, సరకు రవాణాకు రైలు మార్గంపైనే ఆధారపడుతున్నారు. అందుకే జిల్లాలో రైల్వే లైన్లను మరింత విస్తరించేందుకు రైల్వే శాఖ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగా అదనపు రైల్వే లైన్లకు నిధులు మంజూరు అయ్యాయి. ప్రస్తుతం మూడు, నాలుగో లైన్ పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రస్తుతం రాయగడ్ (ఝూర్సుగూడ) నుంచి విజయనగరం వరకు మూడో లైను పనులు జోరుగా జరుగుతున్నాయి. ఇప్పటికే బాడంగి మండలంలోని డొంకినవలస నుంచి విజయనగరం మధ్య పనులు ఇంకా కొనసాగుతున్నాయి. కొత్తవలస నుంచి విజయనగరం వరకు నాలుగో లైన్ పనులు జరుగుతున్నాయి. కాగా, ఇప్పటివరకు భువనేశ్వర్ నుంచి వచ్చే రైళ్లు.. జగదల్‌పూర్(ఛత్తీస్‌గఢ్) వెళ్లాలంటే విజయనగరం స్టేషన్‌కు రావాల్సి వచ్చేంది. ఇక్కడ ఇంజిన్ మార్చుకొని మళ్లీ రాయగఢ్ మీదుగా వెనక్కి వెళ్లాల్సిన పరిస్థఇతి. దీని వల్ల సమయం వృథా అవుతోందని.. రైల్వే శాఖ బైపాస్ విధానాన్ని తెచ్చింది. ఈ విధానంలో రైళ్లు విజయనగరం వెళ్లకుండా.. కొన్నింటిని దువ్వాడ మీదుగా రప్పిస్తారు. ఇందుకోసం గొట్లాం- నెల్లిమర్ల మధ్య అమృత్‌భారత్ నిధులతో దాదాపు 9 కి.మీ. మేర రైల్వే ట్రాక్ ఇప్పటికే నిర్మించారు. మరోవైపు ఈ రైల్వే మార్గాల్లో ఉండే బొబ్బిలి, డొంకినవలస, కోమటిపల్లి, గజపతినగరం, గరుడబిల్లి రైల్వే స్టేషన్ల భవనాలను ఆధునిక హంగులతో నిర్మించారు. ఇందులొ కొన్ని రైల్వే స్టేషన్లలో భవిష్యత్ రద్దీని దృష్టిలో పెట్టుకుని రెండు అదనపు ప్లాట్‌ఫామ్‌లు ఏర్పాటు చేశారు. కాగా, ఈ లైన్లలో కొన్ని ప్రాంతాల్లో రైల్వే గేట్ల వద్ద వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి రైల్వే శాఖ రైల్వే ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే కొన్ని రైల్వే గేట్ల వద్ద అండర్ పాస్‌లను నిర్మించారు.మూడు, నాలుగో లైన్లు పూర్తయితే.. ఈ మార్గాల్లో మరిన్ని రైళ్లు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా అదనపు హాల్ట్‌లు కల్పిస్తారు. ఎక్కువ మంది ట్రైన్లు ఉపయోగిస్తే ట్రాఫిక్ సమస్య కూడా తీరుతుంది. ఇంతకుముందులా లూప్ లైన్లను వాడే పరిస్థితి ఉండదు. విజయనగరం జిల్లాలో పండే మామిడి పండ్లు, మామిడి తాండ్ర వంటి ఆహార ఉత్పత్తులను సులభం గా, వేగంగా ఎగుమతి చేయడానికి వీలు కలుగుతుంది. గూడ్స్ రైళ్లు సకాలంలో ఇక్కడికి చేరుకుంటాయి. ఇప్పటికే రూ. 11 కోట్లతో నిర్మించిన పార్వతీపురం నుంచి జిమిడిపేట లైన్, బొబ్బిలి - డొంకినవలస మధ్య 35 కిలోమీటర్ల ట్రాక్ అందుబాటులోకి వచ్చాయి.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# 'లిక్కర్ రాణి' అని పేరు తెచ్చుకోలే.. కవితపై నిరంజన్ రెడ్డి ఫైర్ !

హైదరాబాద్: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత నిరంజన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. తాను "అడ్డంగా దొరికిపోయి జైలుకు వెళ్లిన వ్యక్తి కాదని.. "లిక్కర్ రాణి" అనే పేరును తెచ్చుకున్న వ్యక్తిని కాదని వ్యాఖ్యానించారు. కవిత వల్ల రాష్ట్ర మహిళల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆరోపించారు. గత ఎన్నికల ముందు కవిత కారణంగా తాము ప్రజల్లో ఇబ్బందులు ఎదుర్కొన్నామని నిరంజన్‌రెడ్డి వెల్లడించారు. ఏ ప్రాంతానికి వెళ్లినా ఆ ప్రశ్నలే ఎదురయ్యాయని... తమ పార్టీ ప్రతిష్ఠ దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై కవిత చేసిన ఆరోపణలను ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నా అని తెలిపారు.కాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్నా ప్రజా సమస్యలపై కవిత నోరు విప్పకుండా.. బీఆర్ఎస్ నాయకులపై మాత్రమే విమర్శలు చేయడం ఏ ఉద్దేశ్యంతోనో చెప్పాలని నిరంజన్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్‌పై సుతిమెత్తగా.. తమ పార్టీ నేతలపై ఘాటుగా మాట్లాడటం... ఎవరి మెప్పుకోసం?" అని నిలదీశారు. సబితా ఇంద్రారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, జగదీశ్ రెడ్డి వంటి సీనియర్ నేతలపై కవిత



చేస్తున్న ఆరోపణలు పార్టీ బలం దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన అన్నారు.కవిత తాను చేసిన ఆరోపణలను నిరూపించగలిగితే ముందుకు రావాలని సవాల్ విసిరారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో తాను ఎవరి మీదా కక్షపూరితంగా కేసులు పెట్టించలేదని స్పష్టం చేశారు. బీసీ వర్గాలపై తాను కేసులు పెట్టించానని చెబితే, ఆ జాబితాను మీడియా ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. తాను "హరీశ్ రావు మనిషి" అని ప్రచారం చేయడం అసత్యమని నిరంజన్‌రెడ్డి స్పష్టం చేశారు. తాను వంద శాతం కేసీఆర్ మనిషినే... ఆయన ఆదేశాలే నాకు ధర్మం అని ప్రకటించారు. పార్టీ అధినాయకుడి కుమార్తె అయినప్పటికీ కవిత తప్పులు చేస్తే కూడా తాను ఎప్పుడూ పబ్లిక్‌గా మాట్లాడలేదని.. కేసీఆర్‌కు మానసిక క్షోభ కలగకుండా చూసానని అన్నారు.తహసీల్దార్ కార్యాలయానికి నిప్పుపెట్టిన ఘటనలో తన పాత్ర ఉండేదని చేసిన ఆరోపణలను నిరంజన్‌రెడ్డి కొట్టిపారేశారు. ఒక కార్యాలయంలో రికార్డులు కాలిపోతే... ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల్లో ఉన్న దస్త్రాలు ఎలా మారిపోతాయి? అలాంటి అవివేకపు మాటలు మానుకోవాలని కవితను విమర్శించారు.తెలంగాణ జాగృతి పేరుతో కవిత చేసిన వ్యాఖ్యలపై కూడా నిరంజన్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఆమె ఆడకుంటే బతుకమ్మే లేదన్నట్టు మాట్లాడటం... తెలంగాణ సాంప్రదాయాలను తనిఖీ చేసుకునే స్థాయిలో కవిత వ్యాఖ్యానించడం ప్రజల మనోభావాలను అవమానించినట్లే అని తీవ్రంగా వ్యాఖ్యానించారు. కవిత తండ్రి వయసున్న తనపై మాట్లాడటం ఎవరికి లాభం చేకూర్చేందుకని ప్రశ్నించిన నిరంజన్‌రెడ్డి.. కొన్ని డూప్లికేట్ కాంగ్రెస్ నేతలు రాసిన స్క్రిప్ట్‌ను చదువుతున్నట్టుందని వ్యాఖ్యానించారు.వ్యక్తిగత దూషణలు, సంస్కారం లేని భాష రాజకీయాల్లో అనుచితమని హెచ్చరించారు. వనపర్తి నియోజకవర్గంలో తాను లక్షా 25 వేల ఎకరాలకు సాగునీరు అందించానని, అందుకే ప్రజలు ప్రేమగా 'నీళ్ల నిరంజన్ రెడ్డి'గా పిలుస్తారని గుర్తుచేశారు. ప్రజల కోసం చేసిన పనులే తన అసలైన బలం అని, కవితలాంటివారి విమర్శలు తనను దెబ్బతీయలేవని స్పష్టం చేశారు.

## వైకుంఠ ద్వార దర్శనం- రూ 300 టికెట్లు జారీ ఇలా, ఏ రోజు ఎన్ని..!



అమరావతి : తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. భక్తుల సౌకర్యాలు పెంచేందుకు టీటీడీ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా కొత్త ప్రతిపాదనల పైన కసరత్తు చేస్తోంది. ఈ ఏడాది వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం కల్పించాలని నిర్ణయించింది. కాగా, రూ 300 టికెట్ల జారీ తేదీలు.. ఏ విధంగా పొందాలో టీటీడీ వెల్లడించింది. ఈసారి సామాన్య భక్తులకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది.తిరుమలలో డిసెంబర్ 30వ తేదీ నుంచి వచ్చే ఏడాది జనవరి 8వ తేదీ వరకు వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని భక్తులు స్వామివారిని దర్శించుకోవచ్చని ప్రకటించింది. పది రోజుల దర్శన కాలంలో మొత్తం 182 గంటల సమయం ఉండగా, అందులో 164 గంటలను సాధారణ భక్తులకే కేటాయించారు. వైకుంఠ ద్వార దర్శనాలు ప్రారంభమయ్యే మొదటి మూడు రోజులు (డిసెంబర్ 30, 31, జనవరి 1) రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి దర్శనాలను పూర్తిగా రద్దు చేశారు. కాగా, రూ 300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను డిసెంబర్ 5న టీటీడీ విడుదల చేయనుంది. జనవరి 2 నుంచి 8 వరకు రోజుకు 15 వేల టికెట్ల చొప్పున కేటాయించాలని తాజాగా నిర్ణయం తీసుకున్నారు. 5వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు వీటిని ఆన్ లైన్ లో విడుదల చేయనున్నారు.%ఇక, తొలి మూడు రోజులకు (వైకుంఠ ఏకాదశి, ద్వాదశి, న్యూ ఇయర్) కు సంబంధించిన ఉచిత ద్వార దర్శనం టోకెన్ల కోసం ఈ నెల 27 నుంచి డిసెంబర్ 1 వరకు రిజిస్ట్రేషన్ చేసకోవాలని సూచించారు. డిసెంబర్ 2న ఈ డిప్ ద్వారా దర్శనాలను కేటాయిస్తారు. తొలి మూడు రోజులే దర్శనాలకు రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆ మూడు రోజులకు దాదాపు 2.13 లక్షల మందికి టోకెన్లు కేటాయించేలా టీటీడీ ప్రణాళికలు సిద్ధం చేసింది. జనవరి 2 నుంచి ఏడు రోజులు సర్వదర్శన భక్తులు నేరుగా తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకోవచ్చు. ఇక.. ఈ నెల 27న అమరావతి లోని శ్రీవారి ఆలయంలో కీలక ఘట్టం చోటు చేసుకోనుంది. అదే రోజు సీఎం చంద్రబాబు టీటీడీ పైన సమీక్ష చేయనున్నారు. వైకుంఠ ఏకాదశి నిర్వహణ పైన సీఎం కీలక సూచనలు చేసే అవకాశం ఉంది.

## తిరుపతి వందేభారత్ ప్రయాణీకులకు గుడ్ న్యూస్, ఇక నుంచి..!!



తిరుపతి: వెళ్లే ప్రయాణీకులకు రైల్వే శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. సికింద్రాబాద్ – తిరుపతి వందే భారత్ నిర్వహణ పైన కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణీకుల నుంచి వస్తున్న డిమాండ్ మేరకు కొత్త నిర్ణయం అమలుకు సిద్దమైంది. దీని ద్వారా ఈ రైలులో ప్రయాణం కోసం వేచి చూస్తున్న ప్రయాణీకులకు వెసులుబాటు కలగనుంది. ఈ రైలుకు సంబంధించి తాజా నిర్ణయం రేపు (బుధవారం) నుంచి అమల్లోకి రానుంది. ఈ మేరకు రైల్వే శాఖ తాజాగా వివరాలు వెల్లడించింది.తిరుమల వెళ్లే శ్రీవారి భక్తుల కోసం రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్–తిరుపతి మార్గంలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ బుధవారం నుంచి 20 బోగీలతో పరుగులు పెట్టనుంది. ఇప్పటి వరకు 2 ఎగ్జిక్యూటివ్ క్లాస్, 14 ఏసీ చైర్‌కార్‌లతో కలిపి మొత్తం 16బోగీలతో నడుస్తున్న వందే భారత్‌కు అదనంగా మరో 4 ఏసీ చైర్‌కార్లను శాశ్వత ప్రాతిపదికన జత చేయాలని దక్షిణ మధ్య రైల్వేనిర్ణయించింది. దీంతో ప్రస్తుతం ఉన్న సీట్ల సంఖ్యకు అదనంగా మరో 312 సీట్లు ప్రయా ణికులకు అందుబాట్లోకి రానున్నాయి. కాగా, ఈ మార్గంలో వందేభారత్‌కు స్టాపేజీలు, వేళల్లో ఎటువంటి మార్పులేదని రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ రైలు లో వెయింటింగ్ లిస్టు నిత్యం పెరుగుతున్న కారణంగా ప్రయాణీకుల డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.సికింద్రాబాద్ – తిరుపతి వందేభారత్ ద్వారా మొత్తం 660కిలోమీటర్ల దూరాన్ని కేవలం 8గంటల 30నిముషాల్లోనే చేరుకుంటుంది. ఈ రూట్ లో నాలుగు స్టేషన్లు నల్గొండ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరులో మాత్రమే స్టాప్స్ ఉండనున్నాయి. వారంలో మంగళవారం మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉంటుంది. కాగా.. ఈ రైలు ప్రారంభం నుంచి ప్రయాణీకుల నుంచి ఆదరణ కొనసాగుతోంది.దీంతో.. ఇప్పుడు ఈ కోచ్ ల సంఖ్య పెంపు నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా విజయవాడ నుంచి బెంగళూరు వయా తిరుపతి మధ్య మరో వందేభారత్ వచ్చే నెల నుంచి పట్టాలెక్కనుంది. ఈ మేరకు ముహూర్తం ఖరారైంది. ఈ రైలు అందుబాటులోకి వస్తే విజయవాడ నుంచి తిరుపతికి నాలుగున్నార గంటల్లోనే చేరుకునే అవకాశం ఉంది. అదే విధంగా విశాఖ నుంచి తిరుపతికి వందేభారత్ ఏర్పాటు కోసం డిమాండ్ ఉన్నా.. దూరం కారణంగా వందేభారత్ స్లీపర్ ఈ మార్గంలో ఖరారు చేస్తామని.. ఇందుకు మరింత సమయం పడుతుందని రైల్వే అధికారులు చెబుతున్నారు.

## వైసీపీలోకి జేసీ వారసుడు - సీమలో మారుతున్న లెక్కలు..!

అమరావతి : ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. 2029 ఎన్నికలు లక్ష్యంగా పార్టీ లు కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నాయి. కొందరు ముఖ్య నేతలు వచ్చే ఎన్నికల్లో సీట్ల పైన ఆశ పెట్టుకున్నారు. ఇక.. 2024 ఎన్నికల్లో అనూహ్య ఓటమి చవి చూసిన జగన్.. ఇప్పుడు తన రూటు మార్చారు. ప్రతీ సీటు పైన ఆచి తూచి నిర్ణయం తీసుకుంటున్నారు. అందులో భాగంగా టీడీపీకి బలమైన నేతలుగా ఉన్న వారి పైన ఫోకస్ చేసారు. అందులో భాగంగా అనంతపురం జిల్లాలో జేసీ వారసుడు వైసీపీలోకి ఎంట్రీ పైన ఆసక్తి కర చర్చ సాగుతోంది.అనంతపురం జిల్లాలో కొత్త రాజకీయాలు కనిపిస్తున్నాయి. జేసీ దివాక్ రెడ్డి కుమారుడు పవన్ రెడ్డి వైసీపీలో చేరుతున్నారంటూ పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. 2019 ఎన్నికల్లో పవన్ రెడ్డి టీడీపీ నుంచి అనంతపురం ఎంపీగా పోటీ చేసారు. ఆ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి తలారి రంగయ్య చేతిలో పవన్ ఓడిపోయారు. ఇక, 2024 ఎన్నికల్లో టీడీపీ జేసీ కుటుంబానికి ఒక సీటు మాత్రమే ఇస్తామని స్పష్టం చేసింది. ఫలితంగా జేసీ ప్రభాక్ రెడ్డి కుమారుడు అస్మిత్ రెడ్డికి తాడిపత్రి సీటు కేటాయించారు. కాగా, అస్మిత్



గెలుపొందారు. ఇక.. పవన్ పూర్తిగా వ్యాపారాలకే పరిమితం అయ్యారు. పవన్ రెడ్డి ఎంపీగా పోటీ చేయాలని తాను కోరుకుంటున్నట్లు జేసీ కుటుంబం పదే పదే చెబుతోంది. వచ్చే ఎన్నికల్లోనూ జేసీ కుటుంబానికి టీడీపీలో ఒక సీటు మాత్రమే దక్కే ఛాన్స్ ఉందని భావిస్తున్నారు.ఈ సమయంలో పవన్ రెడ్డి వైసీపీలో చేరుతారనే ప్రచారం ఊపందుకుంది. జగన్ తో చిన్నప్పటి నుంచి పవన్ కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. రాజకీయంగా విభేదించినా.. ఇప్పుడు మాత్రం జేసీ కుటుంబం నుంచి జగన్ పైన విమర్శల జోరు తగ్గింది. కొంత కాలం క్రితమే కాంగ్రెస్ పీసీసీ చీఫ్ గా పని చేసిన శైలజానాథ్ వైసీపీలో చేరే సమయంలో పవన్ రెడ్డిని కలిసారు. తాను వైసీపీలో చేరుతున్న అంశాన్ని చర్చించారు.ఆ సమయంలోనే పవన్ వైసీపీలో చేరుతున్నారనే చర్చ జరిగినా.. ఆయన ఖండించారు. కాగా.. ఇప్పుడు తిరిగి అదే చర్చ మొదలైంది. పవన్ రెడ్డి వైసీపీలో చేరేందుకు నిజంగానే సిద్ధమయ్యారా... జేసీ కుటుంబంతో రాజకీయంగా పోరాటం చేస్తున్న వైసీపీ నేతలు ఇందుకు మద్దతిస్తారా అనేది కీలకంగా మారుతోంది. అయితే, ప్రచారం సాగుతున్నట్లుగా పవన్ వైసీపీలోకి వచ్చేందుకు ముందుకు వస్తే.. జగన్ ఆమోదం తెలిపే ఛాన్స్ ఉందని భావిస్తున్నారు. చివరకు జేసీ పవన్ రెడ్డి ఏ నిర్ణయం తీసుకుంటారేది రాజకీయంగా ఆసక్తి కరంగా మారుతోంది.

## భూమనకు సీఐడీ షాక్..! పరకామణి కేసులో సమన్లు..!

అమరావతి : ఏపీలో గత వైసీపీ హయాంలో చోటు




చేసుకున్న తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణి చోరీ కేసు పలు మలుపులు తిరుగుతోంది. గతంలో లోకాయుక్తలో రాజీ చేసిన ఈ కేసును కూటమి సర్కార్ తిరిగి విచారణ చేపట్టడం, అలాగే ఈ కేసులో ఫిర్యాదుదారుగా ఉన్న మాజీ విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ తాజాగా తాడిపత్రి రైల్వే ట్రాక్ పై హత్యకు గురికావడం వంటి పరిణామాల నేపథ్యంలో మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పాత్రపై సీఐడీ ఫోకస్ చేస్తోంది.ఇందులో భాగంగా వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డికి ఇవాళ సీఐడీ సమన్లు పంపింది. పరకామణి చోరీ కేసులో ఇవాళ సాయంత్రం విచారణకు రావాలని సీఐడీ నోటీసుల్లో పేర్కొంది. టీటీడీ పరకామణిలో 920 అమెరికన్ డాలర్లను అందులో పనిచేసే ఉద్యోగి రవికుమార్ చోరీ చేసిన తర్వాత ఈ కేసును భూమన ఛైర్మన్ గా ఉండి రాజీ చేయించారు. దీంతో ఆయన పాత్రను విచారించేందుకు సీఐడీ సిద్ధమవుతోంది.పరకామణిలో రవి కుమార్ చోరీ తర్వాత భూమన హయాంలోనే టీటీడీకి ఆయన ఆస్తుల్ని రాయించి లోకాయుక్తలో రాజీ చేయించారు. ఈ వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. దీంతో హైకోర్టు సమగ్ర విచారణకు ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలోని అధికారుల బృందం ఇవాళ సాయంత్రం 4 గంటలకు పద్మావతి గెస్ట్ హౌస్ లో విచారణకు రావాలని భూమనకు నోటీసులు పంపింది.డిసెంబర్ 2 లోగా హైకోర్టుకు సీఐడీ నివేదిక ఇవ్వాల్సి ఉంది. ఈ నేపథ్యంలో భూమన ఇచ్చే వాంగ్మూలం కీలకంగా మారింది. అప్పట్లో ఆయన టీటీడీ ఉద్యోగి రవి కుమార్ పై తిరుపతి పోలీసులు కేసు పెట్టిన తర్వాత రోజే లోకాయుక్తలో ఎలా రాజీ చేయించారన్న దానిపై సీఐడీ వివరాలు రాబట్టనుంది.

## గోదావరి పుష్కరాల ముహూర్తం, కుంభమేళా తరహాలో- ఈ సారి ప్రత్యేకతలు..!

అమరావతి : గోదావరి పుష్కరాలకు ఈ సారి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ముహూర్తం ఖరారైంది. దేశ విదేశాల నుంచి గోదావరి పుష్కరాలకు తరలి రానున్నారు. కేంద్రంతో పాటుగా ఏపీ ప్రభుత్వం పుష్కరాల నిర్వహణ కోసం ప్రత్యేక చర్యలు మొదలు పెట్టింది. కేంద్రం నిధులను ప్రకటించింది. రైల్వే శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కమిటీల ఏర్పాటుతో పాటుగా నిధులను విడుదల చేసింది. కాగా.. కుంభమేళా తరహాలో ఘాట్లు – వసతి సౌకర్యం కల్పిస్తున్నారు. గోదావరి పుష్కరాల కోసం ఏర్పాట్లు మొదలయ్యాయి. ముహూర్తం ఖరారు 2027 జూలై 23 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాల నిర్వహణకు నిర్ణయించారు. కేంద్రం ముందస్తుగానే గోదావరి పుష్కరాల కోసం నిధులు కేటాయించింది. ఇప్పటికే రూ 100 కోట్ల ను పుష్కరాల కోసం ప్రకటించారు. తాజాగా రైల్వే శాఖ పుష్కరాల కు వచ్చే భక్తుల సౌకర్యాల కల్పన కోసం రాజమండ్రి రైల్వే స్టేషన్ కు రూ 271.43 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దేశంలో ప్రధాన ప్రాంతాల నుంచి రాజమండ్రికి ప్రత్యేక రైళ్లు నడుపుతామని.. ముందస్తు గానే ఖరారు చేస్తామని అధికారులు వెల్లడించారు. అఖండ గోదావరి పుష్కరాలు–2027 ముసాయిదా యాక్షన్ ప్లాన్ సిద్ధమైంది. అందరూ ఒకే ఘాట్‌లో స్నానాలు చేసే అవసరం లేకుండా గోదావరి నదిలో ఎక్కడైనా స్నానాలు చేయొచ్చని ప్రచారం



చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న 17 ఘాట్లకు రోజుకు 75,11,616 మంది వస్తారని అంచనా వేస్తున్నారు.2015 లో ఇదే గోదావరి పుష్కరాల ప్రారంభం వేళ చోటు చేసుకున్న ఘటనలు విషాదం మిగిల్చాయి. ఈ సారి పుష్కరాల కోసం 8 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. దీంతో గోదావరి జిల్లాల్లో పుష్కర ఘాట్ల అభివృద్ధికి రూ.904 కోట్లతో ప్రతిపాదలు అధికార యంత్రాంగం సిద్దం చేసింది. సుమారు రెండున్నరేళ్ల కంటే ఎక్కువ సమయం ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటి నుంచే రంగంలోకి దిగారు. కుంభమేళ, రామ ప్రతిష్ట తరహాలో గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పుష్కర ఘాట్ల వద్ద ఉచిత మెడికల్ క్యాంపులు, భక్తుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేస్ తున్నారు. పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని వచ్చే భక్తులకు అనుగుణంగా బఫర్ జోన్?ను ప్రతి పాదిస్తున్నారు. స్టే హోమ్ అనే ప్రతిపాదనతో రెండు రోజులు విడిది ఉండేలాగా ప్రజలతో మమేకం అయ్యే కార్యక్రమాన్ని ప్రతిపాదిస్తున్నారు.ఇందు కోసం కోసం స్వయం సహాయక సంఘాల మహిళలకు 30 రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించాలని నిర్ణయించారు. అఖండ గోదావరి పుష్కరాలు–2027 ముసాయిదా యాక్షన్ ప్లాన్ కూడా సిద్ధమైంది. అందరూ ఒకే ఘాట్‌లో స్నానాలు చేసే అవసరం లేకుండా గోదావరి నదిలో ఎక్కడైనా స్నానాలు చేయొచ్చని ప్రచారం చేయనున్నారు. మరో నాలుగు కొత్త ఘాట్లు అవసరమని భావిస్తున్నారు. యాత్రికుల బస ఏర్పాట్లపై చర్చించారు. రాజమహేంద్రవరం పరిధిలో గోదావరి ఘాట్ల అభివృద్ధికి రూ.904 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించారు. కార్పొరేషన్ రోడ్ల అభివృద్ధికి రూ.456.5 కోట్లు, ఆర్అండ్‌బీ రోడ్లు, బ్రిడ్జిల అభివృద్ధికి రూ.678.76 కోట్లతో ప్రతిపాదనలు చేశారు. సిటీ బ్యూటిఫికేషన్, ఐకానిక్ టూరిజం సైట్ ప్రాజెక్టు కోసం రూ.75 కోట్లతో ప్రతిపాదనలు చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో గోదావరి పుష్కరాల పైన ఉన్నత స్థాయి సమీక్ష జరగనుంది.

# PM Modi Hoists Saffron Flag At Ram Temple In Ayodhya

Prime Minister Narendra Modi on Tuesday ceremonially hoisted a saffron flag atop the Ram temple in Ayodhya, marking the formal completion of its construction.PM Modi was accompanied by RSS chief Mohan Bhagwat during the ceremony, alongside Uttar Pradesh Governor Anandiben Patel and Chief Minister Yogi Adityanath. The right-angled triangular flag, measuring 10 feet in height and 20 feet in length, features the image of a radiant Sun, the sacred symbol 'Om', and the Kovidara tree.The flag hoisting was done on 'Abhijit Muhurat", a planetary constellation considered auspicious by Hindus, temple officials said. The general secretary of the Shri Ram Janmabhoomi Teerth Kshetra, Champat Rai, said the ceremony marked the formal completion of the construction of Ram temple. The saffron colour of the flag symbolises fire and the rising sun -- representing sacrifice and dedication, he said.The "Dhwaja Rohan" ceremony signalled the final phase of the temple's construction, which began after its con-




secration in January 2024.The flag-hoisting is timed for a particularly sacred day-Vivaah Panchami, which commemorates the wedding anniversary of Lord Ram and Goddess Sita. The brief, four-minute ritual is scheduled for a precise auspicious window between 11:52 am and 12:35 pm.Speaking to ANI, Champat Rai, General Secretary, Shri Ram Janmabhoomi Teerth Kshetra Trust said, "On Ram Vivah Panchami, Dhwajarohan will be done on the 'shikhar' of Ram Janmabhoomi Mandir after 11.50 am. PM Modi, RSS Sarsanghchalak Mohan Bhagwat, Swami Govindadev Giri, UP Governor and CM will attend the function...It is a saffron flag, the colours of the flame, the colour of the rising sun. The colour symbolises sacrifice and devotion. The flag is 10 ft tall, 20 ft long and triangular in shape..."The guest list of 6,000-7,000 people is curated to reflect a broad cross-section of society, with a special focus on inviting attendees from diverse caste groups and rural backgrounds, alongside prominent business leaders who supported the project.The flag itself is a feat of engineering. Woven from special silk and parachute fabric by an Ahmedabad-based manufacturer, it is designed to endure harsh weather. At 22 feet long and 11 feet wide, it will be mounted on a 42-foot pole equipped with a 360-degree rotating system, allowing it to withstand winds of up to 60 km/h. The design features a radiant sun, the Kovidara tree, and the sacred 'Om' symbol, embodying the ideals of "Ram Rajya."The ceremony will be attended by RSS Chief Mohan Bhagwat and Uttar Pradesh Chief Minister Yogi Adityanath, who will join PM Modi for prayers following the hoisting. In a notable gesture of inclusivity, three members of Varanasi's Dom community, relatives of the late Dom Raja Jagdish Chaudhary, have been invited. The Dom community holds a significant, though often overlooked, role in Hindu tradition, performing cremation rituals.For the day, general public viewing ("darshan") will be suspended to accommodate the invited guests. A massive 200-foot LED screen will broadcast the ceremony live to attendees seated in 15 specially designated blocks, each named after a revered sage.The celebrations will extend beyond the main temple, with smaller shrines within the complex also being lavishly decorated. The rituals will be led by a group of 108 priests from across India, guided by Kashi scholar Ganeshwar Shastri, culminating in a grand spectacle where helicopters will shower flower petals over the temple spire.

## Canada to Revise Citizenship Rules: How Will Indian Families Benefit?

Canada is revising its citizenship laws to make them more inclusive. The current regulations do not allow Canadians born outside the country to automatically pass on citizenship to their children if they too are born overseas. This has resulted in a group known as 'lost Canadians'. The new changes aim to rectify this situation, offering a "fair, clear way" for citizenship transfer to children born or adopted outside Canada.The proposed changes, encapsulated in Bill C-3, will provide Canadian citizenship to individuals born before the bill's enactment. This will benefit those who would have been citizens if not for previous restrictions like the first-generation limit. "A Canadian parent born or adopted abroad will be able to pass citizenship on to their child born or adopted outside Canada on or after the date the bill comes into force, provided they have a substantial connection to Canada," stated the IRCC.Significant portions of the Citizenship Act, especially the first-generation limit, were deemed unconstitutional by the Ontario Superior Court of Justice on December 19, 2023. The Canadian government chose not to appeal this decision, acknowledging that the law produced "unacceptable outcomes" for the children of Canadians born outside the country.Lena Metlege Diab, Minister of Immigration, Refugees and Citizenship, mentioned that Bill C-3 will address long-standing problems in the country's citizenship laws. "It will provide citizenship to people who were excluded by previous laws, and it will set clear rules for the future that reflect how modern families live. These changes will strengthen and protect Canadian citizenship," Diab stated.Previously, the first Citizenship Act of 1947 led to a class of 'lost Canadians' because of clauses that resulted in many losing their Canadian citizenship or never receiving it. The first-generation limit introduced in 2009 meant a child born or adopted outside Canada would not be considered Canadian if their parent was also born or adopted abroad. The latest amendments aim to rectify these issues, making the Citizenship Act "more inclusive, while maintaining the value of Canadian citizenship."The Canadian Immigration Lawyers Association (CILA) supports the changes, noting they align with regulations in the United States, United Kingdom, and Australia. The previous second-generation cut-off created an unfair, second-class citizenship for Canadians born abroad. CILA stated, "It discriminated based on national origin and forced many women to relocate to Canada just to give birth. Bill C-3 finally removes this unconstitutional barrier."Don Chapman, Founder of the Lost Canadians, praised the government's efforts, stating, "By updating the Citizenship Act to reflect the global mobility of modern Canadian families, the federal government has made access to citizenship more fair and reasonable." The federal government must now set a date for Bill C-3's implementation, with the court extending the deadline to January 2026, giving the IRCC time to finalise the process.The amendments are expected to benefit thousands of Indian-origin families. Immigration lawyers predict a surge in applications once the law is in place. The approach emphasises fairness for families while ensuring that genuine ties to Canada guide citi-

## Chennai-Hyderabad Travel Time to Shrink To 140 Mins As TN Set To Clear Path For Bullet Train


The ambitious high-speed rail link between Hyderabad and Chennai has inched closer to the planning finish line, with the South Central Railway formally forwarding the final alignment proposal to the Tamil Nadu government. The approval from the state is the last major step before the Detailed Project Report (DPR) is locked in, The New Indian Express reported.An official told the English daily that the report will be ready within a month of Tamil Nadu granting its consent. I Jayakumar, Member-Secretary of the Chennai Unified Metropolitan Transport Authority (CUMTA), confirmed that the alignment had been tweaked at Tamil Nadu's request, paving the way for a dedicated stop at Tirupati. The originally proposed route through Gudur has been dropped.Stretching 778 km, the high-speed link aims to shrink the Hyderabad-Chennai journey from an overnight 12-hour trip to just under 2 hours and 20 minutes. In Tamil Nadu, the corridor will touch down at two stations - the iconic Chennai Central and another proposed near Minjur along the Chennai Ring Road. The railways has also sought nearly 50 acres around each station to develop commercial precincts and integrated mobility zones, as per the




report.Ramaphosa Dares to Bet Trump -‘No Genocide’: Shocking LIVE Evidence Leave Him Silent in Front of All

The South Central Railway, in recent letter to the state transport department, urged early sign-off on land acquisition norms, station locations, and inclusion of the project in Tamil Nadu's long-term infrastructure blueprint. The railway zone has also asked for joint inspections with state agencies to ensure the Final Location Survey stays on its time-bound schedule.The portion of the corridor running through Tamil Nadu spans 61 km and includes one of the project's most challenging components - an 11.6-km tunnel that will undergo extensive geotechnical assessment. Railway engineers point out that no forest land falls within the 223.44 hectares earmarked for the state stretch, a factor expected to smoothen environmental clearances. The proposed alignment intersects 65 roads and 21 high-voltage power lines, requiring coordination with multiple state bodies. Construction activity will also need careful planning in populated northern suburbs, including Pondavakkam, Thatchoor, Vichoor, Mathur, and Tondiarpet.The Chennai-Hyderabad alignment is one of two high-speed routes planned in the southern region, along with the Hyderabad-Bengaluru line. Together, they form a crucial part of India's broader push to take high-speed rail beyond the Mumbai-Ahmedabad corridor and connect emerging growth centres across Andhra Pradesh, Telangana, Karnataka, and Tamil Nadu.For Chennai, the project represents a pivotal integration with India's future high-speed rail grid. With two major stations proposed and significant urban interfaces, the city is preparing to position itself as a central hub in the south's fast-evolving rail ecosystem.

# Smriti Mandhana's Fiancé Palash Muchhal Hospitalised in Mumbai; Wedding Remains On Hold





World Cup-winning cricketer Smriti Mandhana and music composer Palash Muchhal were scheduled to get married on Sunday in Maharashtra's Sangli, but the ceremony was postponed after Mandhana's father was hospitalised. Subsequently, the groom, Palash Muchhal, was also admitted due to health concerns.On Tuesday, sources provided an update on Palash Muchhal's condition. They told NDTV that he, who was initially admitted to a hospital in Sangli, has now been shifted to SVR Hospital in Goregaon, Mumbai. According to insiders, his hectic travel schedule for concerts and frequent wedding performances caused severe stress, which eventually impacted his health.On Monday night, Palash's sister and playback singer Palak Muchhal issued a statement via her Instagram Stories, confirming that the wedding had been "put on hold" for now."Due to Smriti's dad's health, Smriti and Palash's wedding has been put on hold. We request all of you to respect the privacy of the families during this sensitive time," she wrote.Smriti Mandhana also fuelled speculation when she deleted all wedding-related posts from her Instagram account. While reports had suggested the couple would marry later this month, Mandhana officially confirmed the engagement last week by sharing a video in which she revealed her ring and danced with her teammates to the popular Lage Raho Munna Bhai song Samjho Ho Hi Gaya.

# Pakistan Strikes Afghanistan's Khost; Kills 10 Including 9 Children, Claims Taliban



At least ten civilians, including nine children, were killed early Tuesday when Pakistani forces carried out an airstrike on a residential area in Afghanistan's Khost province, according to Afghan officials, the IANS reported.The attack struck shortly after midnight in the Mughalgai area of Gurbuz district, targeting the home of a local resident, Waliat Khan. Zabihullah Mujahid, spokesman for Afghanistan's caretaker government, said in a statement on X that the strike destroyed Khan's house and killed nine children - five boys and four girls-along with one woman.Army personnel inspect the suicide attack site outside the border force headquarters in Peshawar on November 24, 2025. (Photo credit: AFP)Mujahid added that separate airstrikes were also conducted in Kunar and Paktika provinces the same night, injuring four civilians.The incident has reignited fears of renewed hostilities along the volatile Afghanistan-Pakistan border, following a brief lull after heavy clashes in October.On October 9, Pakistan launched airstrikes in Kabul, Khost, Jalalabad, and Paktika, prompting retaliatory attacks by Taliban forces on Pakistani military posts between October 11 and 12. Both sides claimed to have inflicted significant losses, with fighting continuing into the morning of October 12.The violence has further strained relations between Islamabad and the Taliban-led government in Kabul. Pakistan accuses Afghanistan of allowing the Pakistani Taliban (TTP) to operate freely across its territory since the Taliban's takeover in 2021. Kabul denies the charge, but tensions escalated after Afghanistan blamed Pakistan for drone strikes in Kabul earlier in October and vowed retaliation.A ceasefire brokered by Qatar on October 19 remains technically in place, though subsequent talks in Istanbul failed to produce an agreement. Afghan negotiators refused to provide written guarantees to prevent TTP fighters from using Afghan soil for attacks inside Pakistan.The latest strike in Khost now raises concerns that the fragile truce could unravel, plunging the border region back into a cycle of violence.

# Delhi Horror: Six-Year-Old Loses Ear In Brutal Pitbull Attack, Dog Owner Arrested


A six-year-old boy suffered grievous injuries after a pitbull allegedly attacked him in Northwest Delhi's Prem Nagar area on Sunday, police said. The shocking incident took place outside the child's home and was entirely captured on CCTV. The footage shows the boy chasing a ball when the neighbour's pet pitbull suddenly charged at him, biting his head and tearing off his ear. The violent attack continued for several seconds before two people managed to pull the dog away from the child.Police have arrested the dog's owner after registering a case at the Prem Nagar police station based on the family's complaint and the medical examination."A case has been filed under sections 291 (negligent conduct with respect to animals) and 125(b) (rash or negligent act endangering life and safety of others) of the Bharatiya Nyaya Sanhita. The dog's owner, Rajesh Pal, has been arrested," a senior police officer confirmed.The boy's grandfather, Kameshwar Rai, expressed anguish over the incident, telling PTI that the child was playing around 3 pm when his ball rolled near the house where the dog was tied. "Everything happened in a moment," he said. Rai alleged that the dog slipped out of the owner's grip and attacked the child.According to him, the injuries are severe, with eight to ten deep bite wounds on the back of the child's head, the entire right ear torn off, and damage to his teeth and face. "Thankfully, he is conscious and able to talk. Two boys from the lane managed to pull the dog away and save him," he added.Rai claimed that the same dog had earlier attacked four other children, and residents had already requested police intervention to remove it for public safety. "No serious action was taken," he alleged. Eyewitness Satish Kumar said the attack occurred around 3:15 pm. "I was at my shop when I saw the dog running. It grabbed the boy by the face. A man nearby helped me, and together we tried to pull the dog off," he said.A PCR call reached the Prem Nagar police station at 5:38 pm, reporting the attack and that the injured child had been taken to the hospital by his parents.Police said their preliminary investigation found that the dog came out from a neighbour's house and sud-



denly attacked the boy while he was playing in Vinay Enclave. The dog belongs to Rajesh Pal (50), a tailor.The child suffered severe injuries, including the loss of his right ear. He was first taken to BSA Hospital in Rohini and later shifted to Safdarjung Hospital, where he is receiving treatment. Accor ding to police, the pitbull was brought home about one-and-a-half years ago by Rajesh Pal's son, Sachin Pal, who is currently in jail in an attempt-to-murder case.Police have collected the child's medical records and recorded the statement of his father, Dinesh (32), who works at a private factory in Kirti Nagar. Based on the findings, a case has been registered and the dog owner arrested, officials said.


# Delhi Records Highest PM2.5 Levels In India; 447 Districts Breach Air Quality Standard

Delhi has emerged as India's most polluted state, recording the country's highest PM2.5 levels, while 447 districts nationwide have exceeded the national air quality limit, according to a new report. The analysis, based on satellite data from March 2024 to February 2025, shows that Delhi's annual PM2.5 concentration stands at 101 micrograms per cubic metre-2.5 times the Indian standard and 20 times the WHO guideline.The study, conducted by the independent research organisation Centre for Research on Energy and Clean Air, ranks Chandigarh second with an annual average PM2.5 level of 70 micrograms per cubic metre, followed by Haryana at 63 and Tripura at 62. Other states exceeding the national limit of 40 micrograms per cubic metre include Assam (60), Bihar (59), West Bengal (57), Punjab (56), Meghalaya (53), and



Nagaland (52).Out of the 749 districts assessed, 447 districts-or 60 per cent-breached the National Ambient Air Quality Standard (NAAQS) for annual PM2.5. The most polluted districts are concentrated in a handful of states: Delhi and Assam each account for 11 of the top 50 districts, nearly half the list. Bihar and Haryana contribute seven districts each, while Uttar Pradesh has four, Tripura three, and Rajasthan and West Bengal two districts each.In several states, every monitored district exceeded the NAAQS, including Delhi, Assam, Punjab, Haryana, Chandigarh, Himac hal Pradesh, Meghalaya, Tripura, and Jammu and Kashmir.Ramaphosa Dares to Bet Trump -'No Genocide': Shocking LIVE Evidence Leave Him Silent in Front of AllOther states also showed widespread violations, such as Bihar (37 of 38 districts), West Bengal (22 of 23), Gujarat (32 of 33), Nagaland (11 of 12), Rajasthan (30 of 33), and Jharkhand (21 of 24).The study excludes Ladakh, Andaman and Nicobar Islands, and Lakshadweep due to insufficient ground monitoring data during the assessment period.







# సంజూ ఔట్, పంత్ రీ-ఎంట్రీ.. సౌతాఫ్రికాతో భారత టీ20 జట్టు ఇదే!



దక్షిణాఫ్రికాతో జరిగే టీ20 సిరీస్ కోసం సంజూ శాంసన్ జట్టులో తన స్థానాన్ని కోల్పోయే అవకాశం ఉంది. అయితే రిషబ్ పంత్ తిరిగి జట్టులోకి రావడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. భారత్ మూడు వన్డేల తర్వాత ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. రిషబ్ పంత్ ఇప్పటికే వన్డే జట్టులోకి తిరిగి వచ్చాడు. భారత్ ప్రస్తుతం జరుగుతున్న టెస్ట్ సిరీస్ తర్వాత దక్షిణాఫ్రికాతో పరిమిత ఓవర్ల సిరీస్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సిరీస్‌లో 3 వన్డేలు, 5టీ20లు ఉన్నాయి. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఆదివారం(నవంబర్ 23) వన్డే జట్టును ప్రకటించింది. శుభ్‌మన్ గిల్ లేకపోవడంతో కేఎల్ రాహుల్ మెన్ ఇన్ బ్లూకి నాయకత్వం వహించనున్నాడు. రుతురాజ్ గైక్వాడ్ రెండేళ్ల తర్వాత వన్డే జట్టులోకి తిరిగి వచ్చాడు. సెలెక్టర్లు ఇంకా టీ20 సిరీస్‌కు జట్టును ప్రకటించలేదు.

మెడ గాయంతో బాధపడుతున్న శుభ్‌మన్ గిల్.. టీ20 సిరీస్‌కు ఫిట్‌గా ఉండే అవకాశం లేదు. దేశవాళీ క్రికెట్లో బరోడా తరపున ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్న తర్వాత హార్దిక్ పాండ్యా టీ20 సిరీస్‌తో తిరిగి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాడు. 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచిన జట్టులో సభ్యుడైన సంజూ శాంసన్‌ను తప్పించే అవకాశం ఉంది.

బ్యాటర్లు

ఈ సిరీస్‌లో అభిషేక్ శర్మ ఓపెనింగ్ చేయడం ఖాయం. శుభ్‌మన్ గిల్ లేకపోవడంతో యశస్వి జైస్వాల్ టీ20 జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఉంది. అభిషేక్ శర్మ బౌలింగ్‌లో కూడా ఉపయోగపడటం వల్ల యశస్వి జైస్వాల్‌ను గతంలో టీ20 జట్టు నుంచి తప్పించారు. ప్రస్తుతం ఓపెనింగ్ స్థానం ఖాళీగా ఉంది. కాబట్టి యశస్వి జైస్వాల్ తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. జైస్వాల్ అత్యంత వేగంగా పరుగులు చేసే బ్యాటర్లలో ఒకడు. సంజూ శాంసన్ ఓపెనింగ్ కూడా చేయగలడు. కానీ అతను టీ20 జట్టు నుంచి తొలగించబడే అవకాశం ఉంది. ఆస్ట్రేలియా సిరీస్‌లో సంజూ శాంసన్ ప్లేయింగ్ ఎలెవన్‌లో స్థానాన్ని కోల్పోయాడు. అతని స్థానంలో జితేశ్ శర్మ ఆడాడు. రిషబ్ పంత్ టీ20 జట్టులోకి తిరిగి రావడానికి సిద్ధంగా ఉండటంతో సంజూ శాంసన్‌ను తప్పించే అవకాశం ఉంది. సూర్యకుమార్ యాదవ్ టీ20 జట్టుకు కెప్టెన్‌గా కొనసాగనున్నాడు. రింకూ సింగ్, తిలక్ వర్మ తమ స్థానాలను నిలబెట్టుకోవాలి. 2025 ఆసియా కప్‌లో రింకూ ఒకే ఒక్క బంతి ఆడాడు, అలాగే ఆస్ట్రేలియాతో వర్షం కారణంగా రద్దైన ఒక మ్యాచ్‌లో మాత్రమే అతనికి ఆడే అవకాశం దక్కింది.

ఆల్ రౌండర్లు

హార్దిక్ పాండ్యాను వన్డే జట్టులో ప్రకటించనప్పటికీ.. అతను టీ20లకు తిరిగి రానున్నాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బరోడా తరపున ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోనున్నాడు. శివమ్ దూబే, అక్షర్ పటేల్ తమ స్థానాలను నిలబెట్టుకునే అవకాశం ఉంది. అక్షర్‌ను వన్డే జట్టు నుంచి తప్పించారు.

బౌలర్లు

జస్‌ప్రీత్ బుమ్రాకు వన్డే సిరీస్ నుంచి విశ్రాంతి ఇచ్చారు, కానీ అతను టీ20లకు తిరిగి రానున్నాడు.హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్ ఇతర పేసర్లుగా ఉంటారు. వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్ స్పిన్ బౌలింగ్ బాధ్యతలను పంచుకుంటారు.

దక్షిణాఫ్రికా టీ20 సిరీస్‌కు భారత్ అంచనా జట్టు:

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, యశస్వి జైస్వాల్, తిలక్ వర్మ, రింకూ సింగ్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, జితేశ్ శర్మ, రిషబ్ పంత్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, కుల్‌దీప్ యాదవ్.

# ఎన్టీఆర్ ఫ్యాన్స్‌ని టెన్షన్‌లో పెట్టేశారుగా..?

దేవర తో లాస్ట్ ఇయర్ బాక్సాఫీస్ పై తన మార్క్ చూపించడానికి వచ్చిన ఎన్టీఆర్ కమర్షియల్ గా వర్క్ అయినా రికార్డులను క్రియేట్ చేయడంలో ఫెయిల్ అయ్యాడు. అందుకే ప్రశాంత్ నీల్ తో అసలు సిసలైన మాస్ సినిమా ఎలా ఉంటుందో చూపించడానికి వస్తున్నాడు. ఎన్టీఆర్, నీల్ కాంబినేషన్ మూవీ పై అంచనాలు నెక్స్ట్ లెవెల్ లో ఉన్నాయి. సినిమా ఇప్పటివరకు జరిగిన రష్ చూసి మేకర్స్ కూడా సూపర్ హ్యాపీగా ఉన్నారట. ఎన్టీఆర్ లోని మాస్ యాంగిల్ ని ప్రశాంత్ నీల్ ఫుల్ గా వాడేస్తున్నాడని తెలుస్తుంది.ఎన్టీఆర్, నీల్ సినిమాకు మొదటి నుంచి డ్రాగన్ టైటిల్ పరిశీలనలో ఉంది. దాదాపు ఆ సినిమా టైటిల్ అదే అని ఆడియన్స్ కూడా ఫిక్స్ అయ్యారు. నిర్మాతలు కూడా అదే ఫిక్స్ అని అనుకున్నారు. కానీ సడెన్ గా మైత్రి రవి శంకర్ మాట మార్చేసి షాక్ ఇచ్చారు. డ్రాగన్ టైటిల్ ఫైనల్ అవ్వలేదని మరో పవర్ ఫుల్ టైటిల్ పరిశీలనలో ఉందని రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పారు. సో అలా చూస్తే డ్రాగన్ టైటిల్ తో ఎన్టీఆర్, నీల్ సినిమా రావట్లేదని అర్థమవుతుంది.దాదాపు ఎన్టీఆర్ ఫ్యాన్స్ అంతా కూడా ఆ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్ ఫిక్స్ అనుకున్నారు. తీరా నిర్మాత ఇలా చెప్పేసరికి షాక్ అవుతున్నారు. డ్రాగన్ ని మించిన టైటిల్ ఆలోచన ఉండబట్టే దీన్ని పక్కన పెట్టి ఉండొచ్చని అంచనా ఉన్నా కూడా ఆ టైటిల్ ఏంటన్నది తెలిస్తే ఫ్యాన్స్ కూడా సాటిస్ఫై అయ్యే ఛాన్స్ ఉంటుంది. ప్రశాంత్ నీల్ తన ప్రతి సినిమాకు టైటిల్ ని కూడా చాలా గ్రాండ్ గా ప్లాన్ చేస్తాడు. కె.జి.ఎఫ్ 1 అండ్ 2 ఇంకా సలార్ సీజ్ ఫైర్ ఇలా టైటిల్స్ అదిరిపోతాయి.ఇక ఎన్టీఆర్ సినిమాకు ఫైనల్ టైటిల్ ఏంటన్నది తెలుసుకోవాలని ఫ్యాన్స్ ఎగ్జైట్ అవుతున్నారు. రాబోతున్న క్రిస్మస్ లేదా సంక్రాంతికి తారక్ సినిమా అప్డేట్ వచ్చే ఛాన్స్ ఉంది. ప్రశాంత్ నీల్ సినిమా తర్వాత ఎన్టీఆర్ త్రివిక్రం తో సినిమా చేయాల్సి ఉంది. మైథాలజీ కథతో గురూజీ ఈసారి చాలా పెద్ద ప్లానింగ్ తోనే ఆ సినిమా చేయబోతున్నారని తెలుస్తుంది.ఎన్టీఆర్ నీల్ మూవీ ఒక భాగంగా వస్తే నెక్స్ట్ ఇయర్ సెకండ్ హాఫ్ తో నీల్ సినిమా పూర్తవుతుంది అప్పుడే రిలీజ్ కూడా ఉంటుంది. ఇక దేవర 2 దాదాపు ఆగిపోయినట్టే అంటున్నారు కాబట్టి త్రివిక్రం తో సినిమాకే ఎన్టీఆర్ తనను తాను రెడీ చేసుకోవాల్సి ఉంటుంది. తారక్ తో గురూజీ మురుగన్ కథతో వస్తారని టాక్.




# అతని బయోపిక్.. దుల్కర్ మాత్రమే ఎందుకంటే..?



సౌత్ సినిమాల్లో మమ్ముట్టి కొడుకుగానే కాకుండా తనకంటూ ఒక సెపరేట్ క్రేజ్ తెచ్చుకున్నాడు దుల్కర్ సల్మాన్. మలయాళంలో స్టార్ గా కొనసాగుతున్న ఆయన తెలుగులో వరుస సినిమాల్లో నటిస్తూ అదరగొట్టేస్తున్నడు. మహానటిలో జెమిని గణేషన్ రోల్ లో మెప్పించిన దుల్కర్ నెక్స్ట్ సీతారామం తో సెన్సేషనల్ హిట్ అందుకోగా నెక్స్ట్ లక్కీ భాస్కర్ కూడా సక్సెస్ అందుకుంది. ఐతే రీసెంట్ గా వచ్చిన కాంత సినిమా కమర్షియల్ గా వర్క్ అవుట్ కాలేదు. సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేసిన కాంత ఆడియన్స్ ని రీచ్ అవ్వడంలో విఫలమైంది.ఐతే ప్రస్తుతం ఆకాశంలో ఒక తార సినిమా చేస్తున దుల్కర్ నూతన దర్శకుడు రవితో మరో సినిమా లాక్ చేసుకున్నాడు. ఇవి రెండు కాకుండా ఒక క్రేజీ బయోపిక్ లో కూడా దుల్కర్ ని ఫైనల్ చేశారని తెలుస్తుంది. ప్రపంచ చెస్ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ జీవిత కథతో సినిమా రాబోతుంది. 3 సార్లు వరల్డ్ చెస్ ఛాంపియన్ గా నిలిచిన ఆనంద్ పాత్రలో దుల్కర్ సల్మాన్ కనిపించనున్నారు.ఐతే ఎంతోమంది స్టార్స్ ఉండగా విశ్వనాథన్ ఆనంద్ గా దుల్కర్ సల్మాన్ మాత్రమే ఎందుకు అంటే.. దుల్కర్ సినిమాలైతే ఎలాంటి ఎక్స్ పెక్టేషన్స్ ఉండవు.. కంటెంట్ బేస్డ్ సినిమాలకు అలాంటి అంచనాలు లేకపోవడమే సగం సక్సెస్ కి రీజన్ అవుతుంది. ఇక మరోపక్క దుల్కర్ వరుస సక్సెస్ లతో సూపర్ ఫాం లో ఉన్నాడు. అతనితో అయితే ఈ బయోపిక్ కి మరింత క్రేజ్ వస్తుందని మేకర్స్ నమ్ముతున్నారు.దుల్కర్ నటించడం వల తెలుగు, తమిళ్ తో పాటు మిగతా సౌత్ లాంగ్వేజెస్ ఇంకా హిందీలో కూడా మార్కెట్ బాగుంటుందని తెలిసిందే. అందుకే విశ్వనాథ్ ఆనంద్ జీవిత కథకు తెర మీద ఆయన పాత్రలో దుల్కర్ ని ఫిక్స్ చేశారు. దుల్కర్ కూడా ఎంచుకున్న పాత్రలో పరకాయ ప్రవేశం చేస్తుంటాడు. అక్కడ తెర మీద చేస్తున్న పాత్ర ఎలా బిహేవ్ చేస్తుందో దానికి 100 పర్సెంట్ అలా ఇచ్చిపడేస్తాడు. కాంత సినిమాలో కొన్ని సీన్స్ లో దుల్కర్ నెక్స్ట్ లెవెల్ యాక్టింగ్ చేశాడు. కానీ సినిమా ఆడియన్స్ కు రుచించలేదు.ఫైనల్ గా విశ్వనాథన్ ఆనంద్ గా దుల్కర్ సల్మాన్ మరోసారి తన వర్సటాలిటీ చూపించాలని చూస్తున్నాడు. సౌత్ లో ఆల్రెడీ సూపర్ పాపులారిటీ తెచ్చుకున్న దుల్కర్ కెరీర్ లో ఈ బయోపిక్ కూడా మరో సర్ ప్రైజ్ ప్రాజెక్ట్ గా ఉంటుందని చెప్పొచ్చు. సో రీల్ విశ్వనాథన్ ఆనంద్ ఆడే ఆట ఎలా ఉంటుందో చూడాలి. క్రీడాకారుల జీవిత కథలు తెర మీద చూపించే ప్రయత్నం అంటే అది పెద్ద సాహసమే అని చెప్పాలి. ఐతే దుల్కర్ సల్మాన్ మాత్రం విశ్వనాథన్ ఆనంద్ పాత్రలో కనిపించేందుకు చాలా ఎగ్జైట్ అవుతున్నట్టు తెలుస్తుంది.

# కుక్క కాటుపై నివేదా కామెంట్.. క్లారిటీ ఇచ్చినా కూడా..

టాలీవుడ్ హీరోయిన్ నివేదా పేతురాజ్ చేసిన కామెంట్స్.. ఇప్పుడు హాట్ టాపిక్ గా మారిన విషయం తెలిసిందే. వీధి కుక్కల వెల్ఫేర్ పై అవగాహన కల్పించే ర్యాలీలో పాల్గొన్న ఆమె, కుక్క కాటును అంత పెద్ద విషయంగా మార్చాల్సిన అవసరం లేదంటూ చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది.తమిళనాడులోని చెన్నైలో జరిగిన స్ట్రీట్ డాగ్స్ వెల్ఫేర్ ర్యాలీలో పాల్గొన్న నివేదా, జంతు హింసపై ఎక్కువ దృష్టి పెట్టాలని కోరారు. ప్రజల్లో భయం పెంచడమో, కుక్కలు నిర్మూలించాలని పిలుపునివ్వడం సమస్యకు పరిష్కారం కాదని ఆమె స్పష్టం చేశారు. కుక్క కాటు మీద భయాందోళన వద్దంటూ వ్యాఖ్యానించారు."మన కళ్ల ముందు జంతువులపై ఎన్నో హింసా ఘటనలు జరుగుతాయి. వాటిపై ఎవరూ మాట్లాడరు. కానీ కుక్క కాటు అంటే మాత్రం ప్రజలు భయపడి, పెద్ద సమస్యలా చూపిస్తారు. రేబీస్ వంటి వ్యాధులు తీవ్రమేనని నిజం. కానీ దాన్ని భయపెట్టే సాధనంగా ఉపయోగించడం సరైంది కాదు" అంటూ నివేదా ర్యాలీలో మాట్లాడారు.ఆ తర్వాత కుక్కలను చంపడం ఎప్పటికీ పరిష్కారం కాదని, వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ మాత్రమే శాశ్వతమైన మార్గమంటూ అభిప్రాయపడ్డారు. దీంతో నివేదా పేతురాజ్ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారగా.. కుక్క కాటు పెద్ద విషయం కాదంటూ ఆమె చేసిన వ్యాఖ్యపై అనేక మంది నెటిజన్లు, సినీ ప్రియులు రెస్పాండ్ అవుతున్నారు.ఇటీవల దేశవ్యాప్తంగా వీధి కుక్కల వల్ల జరిగిన దాడులు, పిల్లలపై జరిగిన దుర్ఘటనల గురించి నివేదాకు తెలియదా అని క్వశ్చన్ చేస్తున్నారు. ఆమె వ్యాఖ్యలు కాస్త కేర్ లెస్ గా ఉన్నాయని చెబుతున్నారు. వీధి కుక్కల సమస్యపై ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్న తరుణంలో అలాంటి వ్యాఖ్యలు చేయడం అస్సలు కరెక్ట్ కాదని అంటున్నారు. అలా అనేక వివిధ రకాలు విమర్శలు చేస్తుండగా.. మళ్లీ నివేదా రెస్పాండ్ అయ్యారు.తన వ్యాఖ్యల ఉద్దేశాన్ని పూర్తిగా కొందరు వక్రీకరిస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియాలో ఇది కామన్ అయిపోయిందని.. ప్రజలు అసలు ఉద్దేశాన్ని అర్థం చేసుకోలేకపోతున్నారని అన్నారు. కొంతమంది కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని అంటున్నారు. వీధి కుక్కలను చంపడం పరిష్కారం కాదు అని చెప్పడమే తన ఉద్దేశ్యమని క్లారిటీ ఇచ్చారు. కానీ విమర్శలు ఆగడం లేదు. దీంతో చివరకు ఏం జరుగుతుందో చూడాలి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM